నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 18 పేజీలు


# రహదారులకు వర్షఘాతం..





- ఎగువ మానేరు ప్రాంతంలో రోడ్లు ధ్వంసం
- కామారెడ్డి - సిద్ధిపేట నిలిచిన రాకపోకలు
- నర్మాల- కోళ్లమద్ది మధ్యలో మానేరు వరదకు దెబ్బతిన్న రహదారి
- పదుల సంఖ్యలో గ్రామాలకు తెగిన సంబంధాలు..



సూర్య గంభీరావుపేట

భారీ వర్షాలకు ఎగువమానేరు ప్రాంతంలో రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. ఒకే సారి భారీ నుంచి అతి భారీ వర్షాలు కామారెడ్డి జిల్లలో కురవడం వలన ఎగువమానేరు కు వరద పోటేత్తడంతో వారం రోజులుగా మానేరు ఉప్పొంగి రోడ్లపైకి నీరు పారడం వలన రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దింతో కామారెడ్డి -సిద్ధిపేట -దుబ్బాక రాకపోకలు వారం రోజులుగా నిలిచిపోయాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కోళ్లమద్ది - నర్మాల రోడ్డు వరద నీటికి పూర్తిగా దెబ్బతిని రహదారి మొత్తం (మిగతా 2లో)

## వరద సహాయక చర్యలను అధికారులు
# కట్టుదిట్టంగా అందించాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి
- 24/7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- భారీ వర్షాలు , వరద సహాయం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి (మిగతా 2లో)






## దొంగతనం కేసులో
# ఇద్దరు మైనర్ల అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు
- 22.71 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- 24 గంటల్లోనే కేసును ఛేదించిన ధర్మపురి పోలీసులు
- ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రెండు టీంలు
- అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ 2లో

సూర్య ధర్మపురి:



## మట్టి తరలింపుకు అవసరమైన
# అనుమతులు పొందాలి



- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల 2లో

# రహదారులకు వర్షఘాతం...

**(మొదటి పేజీ తరువాయి)**

అస్తవ్యస్తంగా కనిపిస్తోంది.కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రోడ్లు ధ్వంసం కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు నాయకులు స్పందించి వెంటనే



రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానిక గ్రామాల ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

**- వాహన దారులకు తప్పని తిప్పలు**

గంభీరావుపేట -లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగులో మట్టిరోడు పూర్తిగా కొట్టుకుపోయింది సిద్దిపేట- కామారెడ్డి - దుబ్బాక వెళ్లాలంటే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అటు నర్మాల కొలమద్ది మీదుగా సిద్దిపేట వెళ్లే రోడ్డు వరదనీటి ప్రవాహానికి పూర్తిగా ధ్వంసం అయింది. వెళ్లడానికి రోడ్డు మార్గం లేక ప్రయాణికులకుతిప్పలు తప్పడం లేదు.

**- రోడ్ల మరమ్మతులు చేపట్టాలి.**



భారీ వర్షాలకు ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగి ప్రవహించటం తో మానేరు ప్రాంతంలో రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

**- కోడె రమేష్ బీజేపీ మండల అధ్యక్షుడు,గంభీరావుపేట.**

# దొంగతనం కేసులో ఇద్దరు మైనర్ల అరెస్ట్

**సూర్య ధర్మపురి:**

దొంగతనం కేసులో ఇద్దరు మైనర్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. సోమవారం ధర్మపురి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రానికి చెందిన కోలేటి మల్లికార్జున్ శు క్రవారం ఉదయం 10 గంటల సమయంలో వ్యాపారం నిమిత్తం తన ఇంటికి తాళం వేసి బట్టల షాపుకు వెళ్లి తిరిగి రాత్రి 7 గంటల సమయంలో ఇంటికి వెళ్లగా ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న 227.100 గ్రాముల (సుమారు 22.71 తులాలు) బంగారు ఆభరణ ాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి పోయినారని గుర్తించి ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి విచారణ చేపట్టారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి రఘు చందర్ సూచనలతో రెండు బృందాలుగా ఏర్పడి సీసీటీవీల ఆధారంగా కోలేటి మల్లికార్జున్ ఇంట్లో బంగారం దొంగతనం చేసినది ఇద్దరు మైనర్లు (అన్నదమ్ములు) గా గుర్తించి సోమవారం ఉదయం ఇద్దరు మహిళ లను వారి ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి బంగారం సుమారు 22 లక్షల విలువగల బంగారు ఆభరణాలను ఇద్దరు పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని చోరీకి పాల్పడిన ఇరువురు (అన్నదమ్ములను) అరెస్టు చేసి జోనల్ జస్టిస్ బోర్డ్ జగిత్యాల యందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ విలువైన వస్తువులను ఎప్పుడు బ్యాంకు లాకర్లలో పెట్టుకో వాలని, ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలను పెట్టుకో వాలని, స్వీయ భద్రతా చర్యలు పాటించాలని అన్నారు. అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్త ఉండాలని తెలిపారు. చోరీ కేసును అతి తక్కువ సమయంలో చేదించిన, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, ధర్మపురి సీఐ రాంనర్సింహ రెడ్డి, ఎస్సైలు ఉదయ్ కుమార్, రవీందర్ కుమార్, కానిస్టేబుల్స్ రమేష్ నాయక్, రణధీర్, రమేష్, రామస్వామి, అరీఫ్, మహేందర్, ఇతర సిబ్బం దిని ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించినారు.

# వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగుల ేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదర ాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్తో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బ తిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మతు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు. వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశిం చారు. గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనుల కు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా లభించిందని, వీటికి పరిహారం అందిం చేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నార ు. ఆగస్టు నెలలో కురిసిన వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 720 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్&బీ రోడ్లు, 11 కోట్ల విలువగల జాతీయ రహదా రులు, 374 కోట్ల విలువగల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు దెబ్బతిన్నాయని అన్నారు.సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్య లు పకడ్బందీ గా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. .వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమా చారం అందించాలని అన్నారు. ఉధృతంగా ప్రవ హించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు.వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపా యల పరిహారం ఇవ్వాలని, చనిపోయిన జంతు వులకు కూడా పరిహారం ఇవ్వాలని తెలి పారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, కిం ద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని అన్నారు.మరి కొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున అందరు కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లా డుతూ ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం 4124 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. జాతీయ రహదారి 44 కు చాలా చోట్ల పెద్ద డ్యామేజీ జరిగిందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తరలింపుకు అవసరమైన అనుమతులు పొందాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో రైల్వే లైన్ నిర్మాణానికి మట్టి తరలింపు అవసరమైన అనుమతులు పకడ్బందీగా పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసర మైన మట్టి అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,రైల్వే లైన్ నిర్మాణం కోసం తంగళ్ళపల్లి మండలం అంకుసా పూర్ గ్రామం చంద్రవాగు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి కేటాయింపు చేయగా ఇప్పటి వరకు 90 వేల 672 క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగిందని అన్నారు. సిరిసిల్ల లో రైల్వే స్టేషన్ నిర్మాణం, రైల్వే లైన్ నిర్మాణం కోసం సమీపంలో గల పాయింట్ నుంచి అవసరమైన మట్టి తరలింపు కేటాయింపు చేయాలని, దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మట్టి తరలింపు కు తగిన విధంగా సినరేజి చార్జిలు వసూలు చేయాలని అన్నారు. నిర్దేశిత కేటాయింపుల మేరకు మాత్రమే మట్టి తరలింపు జరగాలని, అదనంగా మట్టి తరలించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారి మూర్తి కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి 108 రకాల ప్రసాదాలతో ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**



108 రకాల ప్రసాదాలతో వినాయకుడికి ప్రత్యేక పూజల కార్యక్రమం సోమవారం వీణవంక మండలం నర్సింగా పూర్ గ్రామంలోని శ్రీ హరిహర క్షేత్రం నందు ఘనంగా నిర్వహ కులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతు న్నాయి. ఎక్కడ చూసినా.. మండపాలను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. వివిధ మండపాలలో విభిన్న రూపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు.. భక్తుల విశేష పూజలు అందుకుంటున్నాడు. మండపాల్లో నిర్వాహకులు ప్రత్యేక పూజలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతా వరణం నెలకొంది. హిందూ సనాతన ధర్మంలో వినాయకుడుని ఉండ్రాళ్ల ప్రియుడని, నైవేద్య ప్రియుడని అంటూ ఉంటారు. అందుకే భక్తులు ఏడాదికి ఓసారి వచ్చే వినాయక చవితి ఉత్సవాల్లో స్వామివారి ప్రసాదానికి ఏ లోటూ లేకుండా చూసుకుంటారు. స్వామి వారికి ఇష్టమైన ఉండ్రాళ్ల పాయసంతో పాటు.. వివిధ రకాలైన ఫలాలు సమర్పించి ఆ విఘ్నేశ్వరుడిని ఆరాధిస్తారు. ప్రతిరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం చేస్తూ.. గణపతిని పూజిస్తున్నారు. హరిహర క్షేత్రం నందు లంబోదరునికి 108 రకాల ప్రసాదాలను నైవేద్యంగా మహిళా భక్తులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను బిఆర్ఎస్ కొనసాగిస్తుంది

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను బిఆర్ఎస్ పార్టీ కొనసాగిస్తుం దని పలువురు బిఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ వద్ద అమరవీరుల స్థూపాన్ని బిఆర్ఎస్ నాయకులు శుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు కావలసిన యూరియా అందించలేని కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం చర్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. యూరియా కోసం రైతులు ప్రతిరోజు వివిధ ప్రాంతాల్లో అరిగోసలు పడుతున్నారని, అయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు వారి బాధలు కనిపించడం లేదన్నారు. రైతుల బాధలు కనిపించని ప్రభుత్వాన్ని ప్రజలు దించే రోజులు దగ్గరికి పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, కేసిరెడ్డి లావణ్య, నాయకులు కట్కూరి మల్లారెడ్డి, ఎండి. ఇమ్రాన్, పంజాల శ్రీధర్, తిరుపతి, కొండ్ర నరేష్, తిరుపతి, యాదగిరి, లక్ష్మణమూర్తి, దిల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల



# యూరియా కోసం తప్పని పాట్లు

## - రోడ్డెక్కిన రైతన్నలు

**సూర్య,ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం స్థానిక ఐకెపి కార్యాలయానికి వెళ్ళగా అక్కడ యూరియా లేదని సంబంధిత అధికారులు చెప్పడంతో ఉదయము నుంచి వేచి ఉన్న రైతులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి అయిన రాజీవ్ చౌక్ వద్దకు చేరుకొని రాస్తారోకో చేశారు. వీరికి మద్దతుగా మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చి యూరియా కోసం నినాదాలు చేస్తూ సంబంధిత అధికారులు యూరియా కొరతకు గల కారణాలను చెప్పాలని రైతులకు వెంటనే యూరియాను అందుబాటులోకి తీసుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇటువంటి పరిస్థితులు చోటు చేసుకోలేదని రైతులు ఎరువుల కోసం ఈ విధంగా ఏనాడు ఇబ్బంది పడలేదని అన్నారు. గత ప్రభుత్వాలు సొసైటీ ద్వారా రైతులకు యూరియా అందించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసుకున్నారని వెంటనే ఈ మహిళా సంఘాలకు అప్పగించిన యూరియా పంపిణీ బాధ్యతను విరమించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులను చాలా ఇబ్బంది పెడుతున్నారని పండించిన పంటను ఐకెపి సంఘాల ద్వారా కొనుగోలు చేస్తూ రెండు మూడు నెలలు దాటిన డబ్బులు పడకుండా ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ఈ యూరియా కొరతతో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతులకు అవసరమైన యూరియా బస్తాలను వెంటనే ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని కోరారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎద్దండి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎరువుల పరంగా ఎటువంటి ఇబ్బం దులు ఎదుర్కోలేదని వారికి సకా లంలో ఎరువులు అందించిన రైతు ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని, ముఖ్యంగా రైతుల వరి పంటకు కావలసిన యూరియా బస్తాలను సకాలంలో పంపిణీ చేయలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సంబంధిత అధికా రులు స్పందించి యూరియా తెప్పించి రైతులకు పంపిణీ చేసి వారి అవసరాన్ని తీర్చాలని డిమాండ్ చేశారు.సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై చిందమ్ గణేష్, తాసిల్దార్ సురేష్‌లు రైతులను యూరియా కొరత వల్ల ఇబ్బంది జరుగుతున్న విషయం వాస్తవమేనని, పై అధికారులకు ఈ సమస్యను వెలుబుచ్చి పరిష్కారం అయ్యేటట్లు చేస్తామని చెప్పి రైతులను రాస్తారోకో విరమింపచేశారు.

# సి.పి.ఎస్ వద్దు... ఓ.పి.ఎస్ ముద్దు...

## - నల్లబ్యాడ్జిలతో సిపిఎస్ ఉద్యోగుల నిరసన కార్యక్రమం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలంలోని అన్ని కార్యాలయంల ఉద్యోగులు ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు దరించి సి.పి.ఎస్‌కి వ్యతిరేకంగా సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యోగులు మాట్లాడుతూ సి.పి.ఎస్ వలన ఉద్యోగుల హక్కులను భద్రతను కోల్పోతున్నారని ఉద్యోగులు నెలనెల దాచుకున్న డబ్బులను షేర్ మార్కెట్లో పెట్టి ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వాలు జూదం ఆడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటేనే సమాజంలో గౌరవం స్థిరమైన ఆదాయం భవిష్యత్తుపై భద్రత కానీ జాతీయ పెన్షన్ వ్యవస్థ కాంట్రిబ్యూటరీ పెన్షన్ వ్యవస్థ తీసుకు వచ్చి భవిష్యత్తు ప్రయోజనాలపై నీళ్ళు చెల్లు తుందని ఉద్యోగులు దీనిని తీవ్రంగా దీర్ఘకాలంగా వ్యతిరేకిస్తు న్నారని దాదాపు 30 ఏళ్లపాటు ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన వ్యక్తికి కనీస భద్రత లేకపోవడమే దీనికి కారణం అని జాతీయ పెన్షన్ వ్యవస్థ అనేది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజన పథకం. కేంద్ర ప్రభుత్వం జనవరి 1, 2004 నుండి జాతీయ పెన్షన్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. తదనంతరం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పెన్షన్ విధానాన్ని అమలు చేశాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఒకటి సెప్టెంబర్ 2004 నుంచి అమలులోకి తీసుకొచ్చారని దీని వలన ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ కార్యాలయల సి.పి.ఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు

**సూర్య రుద్రంగి**

గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు వినాయక మండపాల వద్ద బొజ్జగణపయ్యకు సోమవారం నిర్వహకులు ప్రత్యేక పూజలు చేశారు. సాయి నగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీజే యూత్, మహాలక్ష్మి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి నిర్వహకులు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొజ్జగణపయ్య ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఈ సంవత్సరం సంమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా గణపయ్యను కోరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# గిరిజనులను అవమానిస్తే నాలుకలు కోస్తాం

## - గిరిజన నాయకుడు అజ్మీర భాస్కర్ నాయక్

**సూర్య గంభీరావుపేట**



గిరిజనులను అవమానిస్తే నాలుకలు కోస్తామని గిరిజన నాయకుడు అజ్మీర భాస్కర్ నాయక్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బిజెపి మాజీ ఎంపీ సోయం బాపూరావు వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. తెలంగాణలో ఎస్టీ జాబితా నుండి మూడు వర్గాలైన, లంబాడి బంజారా సుగాలి కులాలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ మాజీ ఎంపీ సోయం బాపూరావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులు ఆదివాసీలపై ఎస్టీ కులాల మీద కుట్రలను మానుకోవాలని మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం సిగ్గుచేటు అన్నారు. 1950 నుంచి ఆదివాసీలు ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని, 20 సంవత్సరాల తర్వాత ఎస్టీ జాబితాలో చేర్చబడ్డ లంబాడీల వల్ల వారి యొక్క హక్కులను కోల్పోయాం అనడం ఆస్యాస్పదమన్నారు. గిరిజనులను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య విటల్ నాయక్ అజ్మీర బాల్య నాయక్ మూడ్ అంబర్ నాయక్ అజ్మీరా భీమ్లా నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**సూర్య బోయినపల్లి**




మండల ఎస్సైగా రమాకాంత్ నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం విలాసాగర్ గ్రామానికి చెందిన నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై రమాకాంత్‌ను శాలువాతో సన్మానించరు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కళ్లేపల్లి సతీష్, Q6 రిపోర్టర్ దొబ్బల ప్రసాద్, సుంకపాక అనిల్, దమ్మా వెంకటరమణ, జోగు శంకర్, దమ్మా మల్లికార్జున్ తదితరులున్నారు.

# కిష్టంపేటలో కుంకుమార్చాన పూజ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో చైతన్య యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుని వద్ద సోమవారం 25 మంది మహిళలు కుంకుమార్చన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మంత్రాల ఉచ్చరణతో భక్తి పార్వశంతో మునిగిపోయారు.ఈ సందర్భంగా కాలనీ (వాడ కట్టు) మహిళలు మాట్లాడుతూ,ప్రతి ఏటా నిర్వహించే కుంకుమార్చాన పూజ కార్యక్రమంలో పాల్గొనడం,చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ పూజ కార్యక్రమం నిర్వహించినందుకు చైతన్య యూత్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిష్టంపేట మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి,యూత్ సభ్యులు బోడిగే కాశీనాధం, వడ్నల తిరుపతి, వడ్నల మల్లేశం, మణి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

## - బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. కోడె రమేష్ మాట్లాడుతూ, భారీ వర్షాలకు ఎగువ మానేరు ప్రాంతంలో చిక్కుకున్న రైతులను కాపాడేందుకు, బండి సంజయ్ కుమార్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ లతో మాట్లాడి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 4 హెలిక్యాప్టర్లను ఏర్పాటుచేసి వరదలో చిక్కుకున్న రైతులను కాపాడారని, వరదలో గల్లంతైన పంపు కాడి నాగయ్య కుటుంబానికి రూ 1 లక్ష ఆర్థిక సాయం చేయడమే కాకుండా వరద ప్రవాహానికి పంట పొలాలు నష్టపోయిన రైతులకు సహాయంగా సిరిసిల్ల జిల్లాకు రూ. 10 లక్షలు మంజూరు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రధాన కార్యదర్శిలు మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, నాయకులు గంట అశోక్, వాజీదు హుస్సేన్, పత్తి స్వామి, రాజ్ లక్ష్మిపురం, రాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, ఎలేందర్ నాగరాజు గౌడ్, శ్రీనివాస్, దేవేందర్, నర్సింలు, పుల్యా నాయక్ పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపంకు, తెలంగాణ తల్లి విగ్రహంకు

# జలాభిషేకం చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు సోమవారం గుడ్ మానేరు వద్ద తెలంగాణ అమరవీరుల స్తూపంకు తెలంగాణ తల్లి విగ్రహంకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మిడ్ మార్నింగ్ చేరిన కాళేశ్వరం గోదావరి జిల్లాలతో వీర్నపల్లి మండలం బిఆర్ఎస్ నాయ కులు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, భాస్కర్, రాజు, యూత్ అధ్యక్షుడు దేవరాజు, రామస్వామి, ఉస్మాన్, తిరుపతి, పరిషరాములు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫేక్ సంస్థపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి వినతి

## - నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో పేరుతో నడుస్తున్న ఫేక్ ఆర్గనైజేషన్

**సూర్య జగిత్యాల అర్బన్**



నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్‌హెచ్ఆర్‌సి ప్రభుత్వ ట్రేడ్ మార్కింగ్ కాపీ రైట్స్, భారత ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ గుర్తింపుతో గత నాలుగు సంవత్సరాలుగా 14 రాష్ట్రాల్లో దిగ్విజయంగా నడుస్తున్న తమ సంస్థ పేరును జగిత్యాల జిల్లా సబ్ రిజిస్టర్‌లో రిజిస్టర్ చేసుకుని ప్రభుత్వానికి తప్పుదోవ పట్టించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో గా వాడుకున్న సంస్థపై అన్ని హక్కులతో ఉన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ చైర్మన్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఇప్పటికే తెలంగాణ డీజీపీకి జగిత్యాల ఎస్పీకి, జగిత్యాల టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు అందించిన సమాచారాన్ని బట్టి జగిత్యాల సబ్ రిజిస్టర్ తప్పుడు సంస్థను రద్దు చేయాల్సిందిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్‌హెచ్ఆర్‌సి జాతీయ విభాగం అన్ని సాక్షాదారాలతో సోమవారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికే నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి అనే మా సంస్థ ట్రేడ్ మార్కింగ్ ఆక్ట్ కాపీరైట్స్ ప్రకారం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ఎన్‌హెచ్ఆర్‌సి అని పేరును స్వీకరించిందని ట్రేడ్ మార్కింగ్ కాపీ రైట్స్ ప్రాథమిక హక్కుల్లో ఒక హక్కుగా పరిగణించబడిందని ఈ పేరును వాడుతూ సంస్థలు నడిపిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ముంబై లో కేసు నమోదు కాబడిందని దానికి సంబంధించిన ఆధారాలు అన్నీ కూడాను సంబంధిత సబ్ రిజిస్టర్ వారికి రిజిస్టర్ పోస్టులో నేషనల్ కమిటీ ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు, ఇటువంటి ఫేక్ సంస్థల వల్ల అటు ప్రభుత్వాధికారులకు ఇటు అమాయక ప్రజలకు మభ్యపెడుతూ ఈ ఫేక్ సంస్థ పబ్బం గడుపుకుంటుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ చైర్మన్ డాక్టర్ పి సంపత్ కుమార్ తెలియజేశారు, ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో తెలంగాణ ఇన్చార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ కమిటీ నేరుగా సబ్ రిజిస్టర్‌కి అన్ని ఆధారాలతో కూడిన ఫిర్యాదును సమర్పిస్తూ తక్షణమే ఆ సంస్థ తప్పుడు రిజిస్ట్రేషన్‌ని క్యాన్సిల్ చేయాల్సిందిగ కోరారు. అధికారులు తక్షణమే సంబంధిత సంస్థకు క్యాన్సిలేషన్ పెట్టుకోవాల్సిందిగా సూచిస్తూ నోటీసులు జారీ చేస్తామని అన్నారు. తమ సంస్థని తమకు తామే క్యాన్సిలేషన్ చేసుకోకుండా ముందుకు సాగితే పై అధికారులకు తెలియజేసి సంస్థను రద్దు చేస్తామని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఒక సంస్థకు ట్రేడ్ మార్కింగ్ కాపీరైట్ ఉండగా అదే పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం నేరమని ఇటువంటి చర్యలు సరికావని హితవు పలుకుతూ తక్షణమే స్వీయ క్యాన్సిలేషన్‌కు సంబంధించి సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇష్యూ చేస్తామని తెలియజేశారు. దీనికి సంబంధించి మరో ఇద్దరు వ్యక్తులు కూడా ట్రస్ట్‌లో భాగంగా ఫౌండర్స్‌గా ఉన్నారని ఐలినేని శ్రీనివాస్ తో పాటు నక్క గంగారం, గలిపెల్లి గంగా ప్రసాద్ అనే మరో ఇద్దరు వ్యక్తులు కూడా భాగస్వాములుగా ఉన్నట్టు తెలియజేశారు. తమ సంస్థ పేరును వాడుకున్న వారిపై కఠిన చర్యలు తప్పవని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్‌హెచ్ఆర్‌సి హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు మాదను స్వప్న, సౌత్ తెలంగాణ చైర్మన్, బండ్ల రమేష్ జిల్లా ప్రసిడెంట్ సూర్యపేట్, నవిలె నాగయ్య జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూర్యాపేట, సారగండ్ల సైదులు గారు జిల్లా కన్వీనర్ సూర్యాపేట, దున్నపోతు కొమరయ్య జిల్లా కో కన్వీనర్ హనుమకొండ, పట్ట అంజలి దేవి డివిజనల్ చైర్మన్ ఉమెన్ వింగ్ కరీంనగర్, ముతంగి వసంత డివిజనల్ వైస్ చైర్మన్ ఉమెన్ వింగ్ కరీంనగర్, మహంకాళి రాజు డిసిక్ట్ ఛైర్మెన్ జగిత్యాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలి

**సూర్య పెగడపల్లి**



రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని, అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఎగిరేల ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్ గ్రామంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలపై దశ నిర్దేశ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పార్టీ అధ్యక్షుడు జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దీటుగా వెళ్లేలా దిశా నిర్దేశం చేశారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఐకమత్యంగా పనిచేసి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుదామని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసే అన్ని గ్రామాల్లో గులాబి జెండా ఎగిరేలా ప్రతి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండేలా చూడాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సకాలములో రైతు బంధు, రైతు భీమా, 24 గంటల కరెంట్ అందించిన విషయాలను తెలియజేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగనామం పెట్టిన విషయాలను ఎండ కట్టాలని తెలిపారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చిన పార్టీ గెలుపు కోసం గ్రూప్ రాజకీయాలు పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి తోపాటు గ్రామ మాజీ సర్పంచ్ ఇనగండ్ల కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చిర్ర రమణాకర్, మాజీ ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉప్పుగళ్ళ నరేందర్ రెడ్డి, నరసింహా రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, రాజేశ్వరరావు, వెల్మ సత్యనారాయణ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, లక్ష్మీనారాయణ, రాచకొండ ఆనంద్, మడిగల, తిరుపతి, వీరేశం, విజయ్,,సత్తయ్య, లక్ష్మారెడ్డి, ఎండి నబి, కుమార్, లింగయ్య, రాజయ్య, మల్లయ్య, దేవయ్య, గంగ చారి, తిరుమలేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల ధర్నా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ సంఘాల జేఏసి సభ్యులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 సెప్టెంబర్ 2004 రోజు ఉద్యోగుల హక్కుల్ని కాలరాస్తు సిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. అప్పటి నుండి సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహక దినంగా పాటిస్తూ 21 సంవత్సరాల నుండి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నామన్నారు.




ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోతే ఉద్యమాలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజావాణికి 31 దరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 31 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఆందోళన

**సూర్య,రాయికల్**



రైతులు పండించే పంటలకు సరిపడా యూరియా అందివ్వడం లేదని రాయికల్ మండలంలోని ఒడ్డె లింగాపూర్ గ్రామంలో రైతులు ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న భూపతిపూర్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి అధికారులతో మాట్లాడి యూరియా కొరత తీర్చాలని కోరారు. అనంతరం రైతులు ఆందోళన విరమించారు.

# జాతీయస్థాయి బాస్కట్ బాల్ టోర్నమెంట్‌కి ఎంపికైన కేజీఆర్ స్కూల్ విద్యార్థిని

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల గద్వాల జిల్లా ఉత్తనూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కట్ బాల్ టోర్నమెంట్‌లో 75 జూనియర్ ఛాంపియన్ షిప్ టీంకి మెరుగైన ప్రతిభ కనబరిచిన కేజీఆర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న వడ్డేపల్లి సుధన్వి జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. జగిత్యాల జిల్లా నుంచి జాతీయస్థాయికి తమ విద్యార్థి ఎంపిక కావడం ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి విద్యార్థినిని అభినందించారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల సెప్టెంబర్ 2 నుంచి 9వ తేది వరకు పంజాబ్‌లోని లూథియానాలో జరగనున్నాయి. స్కిర్మీస్ బాస్కట్ బాల్ అకాడమీ ఫౌండర్ శ్రీరామ్, సంపత్, విజ్ఞాన్, ఇచ్చిన కోచింగ్‌లో ప్రతిభను కనబరిచి నేషనల్ బాస్కట్ బాల్ టోర్నమెంట్ టీంకు సెలక్ట్ అయ్యానని విద్యార్థిని పేర్కొన్నారు. జగిత్యాల నుంచి సుధన్వి నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొననుంది. విద్యార్థి నేషనల్ టోర్నమెంట్‌కు ఎంపిక కావడంతో పలువురు అభినందించారు.

# నిమజ్జనానికి ఆటంకం లేకుండా చర్యలు

## - మున్సిపల్ కమిషనర్ మోహన్

**సూర్య మెట్‌పల్లి**

వినాయక నిమజ్జ నానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశం మేరకు పట్టణంలోని వట్టి వాగు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వినాయక నిమజ్జనానికి వాగులో పూడిక తీస్తున్నామని, వాగుచుట్టు చదును చేయిస్తూ, గుంతలు ఉన్నచోట వాహనాలకు ఇబ్బందులు ఏర్పడకుండా పూడ్చి వేస్తున్నామని, వాగు వద్ద లైటింగ్ ఏర్పాటు చేస్తామని. క్రేన్ సహాయంతో భారి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నిమజ్జనం సమయంలో మున్సిపల్ సిబ్బందికి వినాయక మండపాల నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.నాగేశ్వరరావు, ఏఈ దీపక్, సానిటేషన్ అధికారి రత్నాకర్, ఆర్ఐ అక్షయ్ కుమార్, మెప్మా టీఎంసీ సోమిడి శివ కుమార్, ముజీబ్, బోర్రోల్ల రాజశేఖర్, నరేశ్ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



# గృహ నిర్మాణ పనులలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో నూతన గృహ నిర్మాణ పనులను చేపడుతున్న ఇంటి యజమానులు, బిల్డర్లు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, టైల్స్, మార్బుల్ పనులకు స్థానిక యూనియన్ కార్మికులనే నియమించుకోవాలని శ్రీ రాజరాజేశ్వర టైల్స్ అండ్ మార్బుల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తాండ్ర సదానందం, సాంస్కృతిక కళాకారుల సంక్షేమ సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రవి కోరారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానికేతర కార్మికులు తక్కువ ధరకు పని చేయడానికి ముందుకు వస్తున్నప్పటికీ, వారి పని నాణ్యత ఆశించిన స్థాయిలో ఉండటం లేదని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. నాసిరకం పనుల వల్ల ఇంటి యజమానులకు ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయని, పని మధ్యలో వదిలి వెళ్లిపోవడం, సమస్యలు తలెత్తినప్పుడు అందుబాటులో లేకుండా పోవడం వంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని వారు తెలిపారు. స్థానిక యూనియన్లో సభ్యులుగా ఉన్న కార్మికులను నియమించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, స్థానిక కార్మికులు తాము చేసే పనికి పూర్తి బాధ్యత తీసుకుంటారన్నారు. ఒకవేళ భవిష్యత్తులో ఏవైనా సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు. ఈ పద్ధతి ద్వారా ఇంటి యజమానులు సుదీర్ఘకాలం పాటు భరోసా పొందవచ్చని, నాణ్యమైన పనికి హామీ లభిస్తుందని పేర్కొన్నారు. పని కోసం పెదపల్లికి వచ్చే ఇతర ప్రాంతాల కార్మికులు సైతం స్థానిక యూనియన్లో చేరి సహకరించాలని అసోసియేషన్ నాయకులు తెలిపారు. దీనివల్ల కార్మికులందరికీ ఒక వేదిక ఏర్పడుతుందని, పని నాణ్యత, పారదర్శకత మెరుగుపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ద్వారా స్థానిక వృత్తులకు మద్దతు లభిస్తుందని, సమాజంలో సౌభ్రాతృత్వం కూడా పెంపొందుతుందని అసోసియేషన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి గడ్డం తిరుమల్, ప్రచార కార్యదర్శి మిరినల రవీందర్ రావు, ఉప్పు వెంకటేశ్వర్లు, భరణి రమేష్, గడ్డం శేఖర్, ఇరువురాళ్ల అంజి, కొండి సురేష్ పాల్గొన్నారు.

# ప్రపంచంలో ఎక్కడ చూసిన మన సింగరేణి ఆనవాళ్లు కనిపించాలి

## - సింగరేణిని ఖండాంతరాలకు విస్తరిస్తాం - సీఎండీ నూనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రపంచంలో ఎక్కడ చూసిన మన సింగరేణి ఆనవాళ్లు కనిపించాలని, సింగరేణి సంస్థ భవిష్యత్తులో దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా ఖండాంతరాల దాకా విస్తరించబోతుందని సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ అన్నారు. మంచిర్యాలలో జరిగిన 55వ వార్షిక రక్షణ పక్షోత్సవ బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన ప్రసంగించారు. సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇప్పటికే ఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్, రాజస్థాన్లోని సోలార్ విద్యుత్ ప్రాజెక్టులతో పాన్ ఇండియా స్థాయిలో తన స్థానాన్ని స్థిరపరచుకుందని చెప్పారు. త్వరలోనే కర్ణాటకలోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి తవ్వకాలు చేపడుతూ కొత్త రంగాల్లో అడుగుపెడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ సింగరేణి విస్తరణ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు.



కొత్త గనులపై దృష్టి సారించిన ఆయన, రాబోయే బొగ్గు వేలంలో సింగరేణి తప్పనిసరిగా పాల్గొంటుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసి, మూడు కొత్త ఉపరితల గనులను ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఈ చర్యలతో సింగరేణి మనుగడను కాపాడుకోవడమే కాకుండా మరింత బలపడు తుందని ఆయన తెలిపారు. కార్మిక సంక్షేమంపై కూడా సిఅండ్ఎండి బలరాం నాయక్ ప్రత్యే కంగా ప్రస్తావించారు. ఉద్యోగులకు రావాల్సిన పి.ఆర్.పి త్వరలోనే విడుదల చేస్తామని, దసరా-దీపావళి బోనస్లు కూడా సమయానికి సకాలంలో కార్మికులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. రక్షణతో పాటు ఉత్పత్తిపై కూడా కార్మికులు మరింత శ్రద్ధ చూపించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ పేరు ఇకపై కేవలం తెలంగాణకే పరిమితం కాదు, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా గర్వంగా వినిపించేలా చేయడం మన లక్ష్యం అని సీఎండీ నూనావత్ బలరాం నాయక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈఅండ్ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), గౌతం పొట్రూ(పా), కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి మడత రమేష్

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను గోదావరిఖని ఏసిపి మడత రమేష్ స్థానిక వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డితో కలిసి మోటారు సైకిల్ పై తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముందస్తుగా తాము సూచించిన విధంగా ఏర్పాట్లు చేశారా అనే విషయాలపై ఏసిపి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏసిపి రమేష్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు, నవరాత్రుల అనంతరం శోభయాత్ర, నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

# గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జేడీకి వీడ్కోలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేసిన బి.శంకర్ పదోన్నతిపై ఇటీవల మేడ్చల్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో విజయ్ భాస్కర్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన శంకర్ ను, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయభాస్కర్ ను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలారపు పర్వతాలు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, ధర్మారం మండల అధ్యక్షులు, జంగ మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఫోటో స్టూడియోలు ఒక్కరోజు బంద్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





పెరిగిన ముడిసరుకులు, నిర్వహణ భారం పెరిగినందున నూతన ధర లు అమలుకొరకు జిల్లావ్యాప్తంగా ఒకరోజు ఫోటో స్టూడియోల బంద్ పాటిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం బంద్ చేపట్టనున్నట్లు, వ్యాపా రులు బందులో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకుర్ గ్రామాలలోని గణేశ్ మండపాల వద్ద సామూహికంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు లక్ష్మీ దేవి పతిమతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గణేష్ మంటపాల వద్ద ప్రత్యేక పూజలు అన్నప్రసాద వితరణ

## - ఊషన్నపల్లిలో ఎస్సై సాయి కృష్ణ-యోగేశ్వరి దంపతుల అన్న ప్రసాద వితరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మంటపం వద్ద ఊషన్నపల్లి గ్రామ వాస్తవ్యులు ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మేడిద సాయి కృష్ణ-యోగేశ్వరి దంపతులు, మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విగ్నేశ్వర స్వాముల వారికి నైవేద్యాలు సమర్పించి ఆశీర్వాదం పొందారు. భక్తులకు గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# జేఎన్టీయూ కళాశాలలో గణపతి నిమజ్జన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న గణనాథున్ని మంథని జేఎన్టీయూ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో ప్రిన్సిపాల్తో పాటు ఉద్యోగులు, విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం కళాశాల ప్రాంగణంలోని రోడ్ల వెంట పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బాణా సంచా కాల్చుతూ, నృత్యాలు చేస్తూ గణనాథునికి వీడ్కోలు పలికారు. అత్యంత భక్తి శ్రద్దలు, నియమ నిష్టలతో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రిన్సిపాల్ శాలువా, పెన్నుతో సత్కరించారు. పూజారి డాక్టర్ విజయ సారథి ఆధ్వర్యంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, మెస్ కాంట్రాక్టర్ జక్కుల రాములు, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రపంచం గర్వించే బీమా సంస్థ ఎల్ఐసి

**సూర్య కరీంనగర్**

ప్రపంచంలో కేవలం 20 దేశాలు మాత్రమే ఎల్ఐసి ఆస్తుల కన్నా ఎక్కువ జీడీపి కలిగి ఉన్నాయని, భారతదేశమే కాదు ప్రపంచం గర్వించే అత్యుత్తమ బీమా సంస్థ ఎల్ఐసి అని కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ అన్నారు.ఎల్ఐసి 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజనల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మలుచుకోవడం ద్వారానే ఎల్ఐసి మార్కెట్ లీడర్‌గా కొనసాగు తోందన్నారు. ప్రస్తుతం 54 రకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయని, ల్యాప్స్ అయిన



పాలసీల పునరుద్ధరణకు అక్టోబర్ 17 వరకు వడ్డీపై 30% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికారిత దిశగా 'బీమా సఖి' కార్య క్రమం ప్రత్యేకమని, మంచిర్యాల బ్రాంచ్ బీమా సఖి మమత MDRT సాధించడం గర్వకారణ మని వివరించారు. జీవిత బీమాకి ఎల్ఐసి పర్యాయపదంగా మారిందని, సామాజిక బాధ్యత లోనూ ముందుంటుందని గుర్తు చేశారు.ముఖ్య అతిథి డాక్టర్ విజయలక్ష్మి (సంజీవని హాస్పిటల్) మాట్లాడుతూ ఎల్ఐసి లాంటి నమ్మకమైన సంస్థ మరొకటి లేదని కొనియాడారు. అహ్మదాబాద్ ఎయిర్‌క్రాఫ్ట్, ఆపరేషన్ సింధూర్ ఘటనల్లో ఎల్ఐసి మాత్రమే ఉదారంగా క్లెయిమ్స్ చెల్లిం చిందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, ఉద్యోగి సంఘాల ప్రతినిధులు రాజ నరేందర్, వాసుదేవ రెడ్డి, రామ్మోహన్‌రావు, రఘువీర్ రెడ్డి, నారాయణ, అంజన్ బాబు, బుచ్చయ్య, ఏజెంట్ల సంఘం నాయకుడు గట్టు రాజయ్యతోపాటు అధిక సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పలు వినాయక మండపాల వద్ద సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సోమవారం విస్తృతంగా పాల్గొన్నారు. కరీంనగర్లో బుట్టి రాజారాం కాలనీ, కోతిరంపూర్ చౌరస్తా, లక్ష్మీనగర్, కిషన్ నగర్ తో పాటు పలు చోట్ల వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని స్వామివారిని రాజేందర్రావు వేడుకున్నారు. బుట్టి



రాజారాం కాలనీ, కోతిరాంపూర్ చౌరస్తా, లక్ష్మీ నగర్, కిసాన్ నగర్ లో అన్నదాన కార్యక్రమాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు, మహిళలందరికీ రాజేందర్ రావు భోజనం వడ్డించారు. వినాయక మండ పాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు రాజేందర్ రావు కు ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా రాజేందర్ రావు రావు మాట్లాడుతూ వినాయక నవరోత్రోత్సవాల సందర్భంగా కరీం నగర్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరుస్తుందని పేర్కొన్నారు. ప్రతి వాడలో స్వామివారికి ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయని ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. గణనాథుని కృప వల్ల కరీంనగర్ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాజేందర్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు, ఆయా కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యాన్ని పెంపొందిస్తున్న షిరిడి సాయి భక్త భజన మండలి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ ఆదర్శనగర్‌కు చెందిన శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి గణనాయకుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పరిచయం చేస్తూ భజనలు, సత్సంగాలు, హనుమాన్ చాలీసా పారాయణాలు నిర్వహిస్తోంది. మండలి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఆధ్యాత్మికవేత్త నలుమాచు చంద్రశేఖర్ తెలిపారు. గత 12 ఏళ్లలో 945 సత్సంగాలు నిర్వహించామని చెప్పారు.స్కంద ఎలైట్ కమిటీ సభ్యులు, ఎస్ఎస్ రెసిడెన్సీ వారు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ పటేల్ దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఢిల్లీ డిఫెన్స్ జూనియర్ కాలేజ్ అధినేత సతీష్ రెడ్డి, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, సరస్వతి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భజన మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భజన మండలి గౌరవాధ్యక్షులు నలు మాచు చంద్రశేఖర్-రాణి దంపతులు, దగ్గుల మధుసూదన్-మౌనిక దంప తులు, శ్రీరాముల రాము, మద్దెల అంజన్న, దండ రాజశేఖర్, సింహాచలం దయాసాగర్, రాచమడుగు వేణు-వనజ, విశ్వనాథుల శ్రీనివాస్, రామిడి శ్రీధర్-మమత, పెద్ది ప్రశాంత్, కుడిదల సతీష్, హరిణి, సావిత్రి తిరుపతి, నీలగిరి అనిత, ఎలగందుల శోభ, చిగిరి భారతి, రామగిరి రవీందర్, సత్య ప్రభ, డోలక్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో వినా యక నవరాత్రి ఉత్సవాలు వైభ వంగా కొన సాగుతున్నాయి. ఈ సందర్భంగా వీణవంక మండలం లోని వల్భాపూర్ గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర సిద్ధి వినాయక కమిటి ఆధ్వర్యంలో ఉత్సవాలను పురస్కరించుకొని మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాగా ప్రతి రోజు భక్తి శ్రద్ధలతో భగవంతుని పూజిస్తూ భజన పాటలు ఆలపిస్తున్నారు. వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమంలో యూత్ సభ్యులు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.

## తాగు" నీటి సమస్యను" తీర్చిన కేంద్రమంత్రి "బండి సంజయ్"

**- బీజేపీ మండల శఅధ్యక్షులు మోడీ రవీందర్**

**సూర్య రామడుగు**



రామడుగు మండ లంలోని రుద్రారం గ్రామంలో కరీంన గర్ ఎంపీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిధులతో బోర్ వెల్‌ను బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ మాట్లాడుతూ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని తాగు నీటి సమస్య ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కి విన్నవించు కోగానే బోర్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డిశక్తి కేంద్రం ఇంఛార్జి కట్ట రవీందర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బొమ్మ కంటి భాస్కర్ చారిమాజీ సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్ రెడ్డి,మండల నాయ కులు మునిగంటి శ్రీనివాస్ చారి,బూత్ అధ్య క్షులు ఒరుగంటి మహేష్, కోటగిరి ప్రశాంత్,మండల శేఖర్,లింగంపెల్లి శ్రీనివాస్ రజక సంఘం అధ్యక్షుడు రాచకొండ సాయిలు, ఉపాధ్యక్షుడు ఒరుగంటి వీరయ్య, సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భజన మండలిల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

**సూర్య, చొప్పదండి**

తిరుమల తిరుపతి దేవస్థానంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణము జరిగిన సందర్భంగా చొప్పదండి హనుమాన్ భజన మండలి, జ్ఞాన సరస్వతి భజన మండలి, ఆదిలాబాద్ భజన మండలి అన్ని భజన మండలిల ఆధ్వర్యం లో ఉట్నూర్‌కు చెందిన రమణయ్య సుభద్ర దంపతుల విజ్ఞప్తి మేరకు ఉట్నూర్ పట్టణంలో 108 ఇండ్లలో హనుమాన్ చాలీసా పారాయణం, నగర సంకీర్తన తో పాటు హరిహర భక్తి గీతాలు భగవాన్ నామస్మరణ చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న చొప్పదండికి చెందిన ఉత్తమ గాయకులు చీకట్ల లచ్చయ్యను హరే రామ హరే కృష్ణ సేవా సమితి వారు ఘనంగా సన్మానించారు. వీటితోపాటు దండె రమాదేవి, బుర్ర మరున,గాజుల రమాదేవి, దండె రవీందర్, వీరితో పాటు పాల్గొన్న కళాకారులను అందర్నీ రమణయ్య సుభద్ర దంపతులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిత్యము చేయాలని హరే రామ హరే కృష్ణ సేవా సమితి వారు కోరారు.

## కాలేశ్వరం జలాలతో అమరవీరుల స్తూపానికి జలాభిషేకం

**సూర్య తిమ్మాపూర్**



మానకొండూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వ ర్యంలో కాలేశ్వరం జలాలను సేకరించి అమరవీరుల స్తూపానికి జలాబి షేకం చేశారు. ఈ సందర్భంగా పిసిగోస్ ఇచ్చిన కాలేశ్వరం తప్పుడు నివేదికను నిప్పంటించి తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లేంగుల ఏకానందం, మహాత్మనగర్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆడిషెర్ల సత్యనారాయణ, తిమ్మాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు పోతురాజు దేవేందర్, మడుపు శ్రీనివాస్ రెడ్డి, జక్కని రవీందర్, ఎడ్ల అంజిరెడ్డి, మాశెట్టి శివకృష్ణ, గూడ తిరుపతి, కట్ట బ్రహ్మం, Md. అక్బర్, నేదునూరి గంగారాజం, కొండ్ర రాజు, మనోహర్, కౌశిక్ రావు, గడ్డి రమేష్, మారం వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్‌లోని మంకమ్మ తోట ప్రాంతంలో చత్రపతి శంభోజీ మహారాజ్ యూత్ ఆధ్వ ర్యంలో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హిందూ వాహిని జిల్లా అధ్య క్షులు న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ చత్రపతి శంభాజీ మహారాజ్ స్ఫూర్తిని మనం కొనసాగిం చాలని యువత దేశభక్తిని ధర్మం పట్ల నిబద్ధతని పెంపొందించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో చత్రపతి శంభాజీ మహారాజ్ యూత్ సభ్యులు ఈసంపల్లి హేమంత్, సిరిపురం మృత్యుం జయ్, గాలి పెల్లి సాయి పవన్, అల్లాడి ఆదర్శ్, కబీర్ సాయి,800 మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంలో జాప్యం తగదు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో జాప్యం చేయడం తగదని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, బిసి కుల జన గణన మండల కన్వీనర్ మార్త రవీందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లా డుతూ శాసనసభ సమావేశాలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభలో ఏకగ్రీవంగా శాసన సభ్యులు అందరు కలిసి తీర్మానం చేసినం దుకు ఎమ్మెల్యేలందరికి ధన్య వాదాలు అన్నారు. ఇప్పుడైనా బిసిలు ఎదగ డానికి చట్టసభలలో, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయుటకు చిత్తశుద్ధితో అన్ని పార్టీలు అమలు చేయుటకై గవర్నర్ ను కలవడానికి వెళ్లిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క వాగ్దానాన్ని అమలు పరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు రేషన్ కార్డు ఇవ్వడం అభినందనీయమన్నారు.

## ఘనంగా కుంకుమ పూజ

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొన సాగుతున్నాయి.ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాలను పురస్కరించుకొని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ, మహా అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాతలు క్రాంతి దంపతులు నిర్వహించారు. కాగా ప్రతి రోజు భక్తి శ్రద్ధలతో భగవంతుని పూజిస్తూ భజన పాటలు ఆలపిస్తున్నారు వినాయక మండపం వద్ద భక్తులకు అన్న దానం కార్యక్రమంలో యూత్ సభ్యులు, పిల్లలు, పెద్దలు, ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

## - సిరిసిల్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

## - విద్యాలయం పరిసరాలు పరిశుభ్రం చేయించాలని ఆదేశాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

# కాళేశ్వరం అవినీతిని సిబిఐకి అప్పగించడంతో బిఆర్ఎస్‌లో వణుకు మొదలైంది

## - సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణకు సీబీఐ కి అప్పజెప్పడంతో బిఆర్ఎస్ నాయకుల్లో వణుకు మొదలైందని ఎలాగైనా ప్రజలను గందరగోళం లో పడేయాలని డ్రామాలకు తెరలేపారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మానేర్ డ్యాం నీళ్లు తీసుకొచ్చి కాళేశ్వరం జలాలు అంటూ అమరవీరుల స్తూపంపై నీళ్లు చల్లి అమరవీరులను అవమానపరిచారని అందుకే అమరవీరుల స్తూపానికి పాలాభిషేకం చేశామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ అన్ని ఆధారాలు బయట పెట్టిందని కాళేశ్వరం ప్రాజెక్టులోని మిగితా బ్యారేజీలు లింక్ కెనాల్‌లలో కూడా నాసిరకం నాణ్యత లోపం ఉందని స్పష్టంగా పేర్కొన్నదని నరేందర్ రెడ్డి అన్నారు.ఇన్నాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆహా ఓహో అని పొగడిన బిఆర్ఎస్ నాయకులకు అవినీతి బండారం బయటపడుతుండడంతో డ్రామాలు మొదలుపెట్టారని నరేందర్ రెడ్డి అన్నారు. ఎన్ని డ్రామాలు చేసినా చివరకు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జైలుకు వెళ్ళక తప్పదని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబ్, వెన్న రాజ మల్లయ్య, దండి రవీందర్, అక్బర్ అలీ,సలీం, కుర్ర పోచయ్య,వంగల విద్యాసాగర్,ఎండి చాంద్ పాషా,నెల్లి నరేష్,బషీర్,మహమ్మద్ భారీ,షబానా మహమ్మద్, అస్తాపురంరమేష్,కుంభాల రాజ్ కుమార్,ముల్కల కవిత,షెహెన్ష,అస్తాపురం తిరుమల,సుదర్శన్,ఎల్లారెడ్డి,కిరణ్ రెడ్డి, లింగ మూర్తి,జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## - జ్యోతి కుమార్, ఓబులేసు

**సూర్య, వీణవంక**



కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధీనంలో పని చేస్తున్న సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సంస్థలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన కొల్లూరి రవీందర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఆ శాఖ రీజినల్ డైరెక్టర్ జ్యోతి కుమార్, ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ఓబులేసు అన్నారు. కొల్లూరి రవీందర్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ దంపతులను తోటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా సంస్థలో నిబద్ధత, క్రమశిక్షణతో పని చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉద్యోగి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఏడి గోపాల్ రావు, కరీంనగర్ జిల్లా నగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ నగర, ప్రధాన కార్యదర్శి కట్టరాజు నగర, శ్రీరాములపేట మాజీ సర్పంచ్ కొల్లూరి సంధ్య బాబురావు, గుండేడు మాజీ సర్పంచ్ చికిలే లక్ష్మణ రావు, రెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ మాడ విజేందర్ రెడ్డి, బంధు మిత్రులు దేవునూరి కుమారస్వామి, సాంబశివరావు, శంకర్ రావు, రాజేశ్వర్ రావు, ఎడవల్లి సంజీవ రెడ్డి, రామారావు, శ్రీరామ్, సంపత్, అర్చన, శివాజీ, సంతాజీ, శ్రీనివాస్ రావు,శ్రీరాంమూర్తి, తిరుపతి రావు, ఉద్యోగులు హాజరై ఆయన సామాజిక స్పృహను కొనియాడారు.

# బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ ఆమోదంతో సంబరాలు

**సూర్య కరీంనగర్**

సెప్టెంబర్ 1, ఇందిరా చౌక్, కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ శాసనసభలో ఆమోదం తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు, మిఠాయిలు పంచడం, టపాసులు పేల్చడం జరిగింది.కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్, ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొని సంబరాల్లో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేంద్ర, మాచర్ల ప్రసాద్, మడుపు మోహన్, అహమ్మద్ అలీ, మూల రవీందర్ రెడ్డి, మహమ్మద్ ఆరిఫ్, వెన్న రాజా మల్లయ్య, లింగంపల్లి బాబు,



వంగల విద్యాసాగర్, నెల్లి నరేష్, నూనె గోపాల్ రెడ్డి, తోట అంజయ్య, కుంబాల రాజకుమార్, శ్రీరాముల రమేష్, కుర్ర పోచయ్య, జక్కని ఉమాపతి, పడిశెట్టి భూమయ్య, మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, దిండుగాల మధు, మూల కృష్ణారెడ్డి, కట్ల సతీష్, స్వప్నశ్రీ, జాఫర్, సుంకరి గణపతి, ఎంఏ కరీం, బోనాల మురళి, వీర దేవేందర్, పంజాల స్వామి గౌడ్, పెద్దెల్లి ఆంజనేయులు, బొంగోని గోపాల్ గౌడ్, వాసాల రవీందర్, అందె శంకర్, గడ్డం శ్రీరాములు, మార్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య బోయినపల్లి**

గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన లక్కీ రెడ్డి కమలాకర్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి. బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పైన బోయినపల్లి మండలం కొదురుపాక ల అనుచిత వాక్యాలు చేసి, దుర్భాషలాడగా, కాంగ్రెస్ నాయకులు, ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతినే విధంగా మాట్లాడము సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి పైన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్ దరఖాస్తు మేరకు, ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాళేశ్వరం జలాలతో అమరవీరుల స్తూపానికి జలాభిషేకం

**సూర్య కరీంనగర్**



బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాలతో, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కాళేశ్వరం జలాలను లిఫ్ట్ చేసి కరీంనగర్ అమరవీరుల స్తూపానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నారదాసు లక్ష్మణరావు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాళేశ్వరం తెలంగాణ రైతాంగానికి అన్నపూర్ణగా నిలిచిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతో అపవిత్రం చేసిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ప్రాజెక్టును మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత%-%మహేష్ గౌడ్, మాజీ ఎంపీపీ తిరుపతి నాయక్, కొత్తపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు జంగిలి ఐలెందర్ యాదవ్, గందె మాధవి-మహేష్, కోల సంపత్ రెడ్డి, దిండిగాల మహేష్, కర్ర సూర్యశేఖర్, నేతి రవివర్మ, చీటీ రాజేందర్ రావు, మైనారిటీ నగర అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, నాయకులు నయీం, నారదాసు వసంతరావు, విద్యార్థి నాయకులు చుక్కా శ్రీనివాస్, బొంకూరి మోహన్, ఆరే రవి గౌడ్, గంటల రేణుక, కర్రె పావని, చేతి చంద్రశేఖర్, ఒద్దాల రాజు, అఫ్రోజ్, ఒద్దాల శ్రీహరి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**సూర్య, వీణవంక**



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సోమవారం మేజర్ ధ్యాన్ చందు జయంతిని పురస్కరించుకొని ఆయనకు నివాళులు అర్పిస్తూ క్రీడల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడానికి మల్లారెడ్డిపల్లి యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఎనిమిది జట్లు పాల్గొనగా మొదటి విజేతగా చల్లూరు జట్టు, రెండో విజేతగా నిలిచిన మల్లారెడ్డిపల్లి జట్టులకు యూత్ అధ్యక్షులు కర్రె నాని, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు నిమ్మల రాజయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దూలం సురేష్, గంధం ప్రశాంత్, రాజు, కిషన్, విజయ్, సన్ని, గణేష్, హర్షవర్ధన్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలా వద్ద పోలీసుల తనఖీ

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని గణేష్ మండపాల వద్ద కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు బాంబు డిస్పోజల్ టీం చేత తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. ఎలాంటి అవంచనీయ ఘటనలు జరుగకుండా చర్యలలో భాగంగా బాంబులు గాని, ఇతర ఏమైనా పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పదంగా ఉన్న వస్తువులను బాంబు డిస్పోజల్ టీం చేత తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో గంగాధర ఏఎస్ఐ భగవాన్ రెడ్డి, బాంబు డిస్పోజల్ టీం, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 3 నుండి మండల స్థాయి క్రీడోత్సవాలు

**సూర్య, హుజూరాబాద్**

ఈనెల 3 నుండి 6వ తేది వరకు హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హుజురాబాద్ మండల స్థాయి టోర్నమెంట్, ఎంపికలు జరుగనున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ఎమ్మార్సీలో మాట్లాడుతూ ఈనెల 3న 14, 17 సంవత్సరాల బాలబాలికల ఖో ఖో, 4వ తేదిన కబడ్డీ, 6వ తేదిన వాలీబాల్, అథ్లెటిక్స్ అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు తప్పకుండా హెచ్ఎం సంతకం చేయబడిన బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్‌ను తీసుకువచ్చి ఎస్జిఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్‌కు అందజేయాలని, ఎలాంటి సందేహాలున్న 8096791096 ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.

# మహాత్మానగర్‌లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం





**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించబ డింది. గ్రామంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ అన్నదానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి అన్నదాతలుగా బోనాల విజయ, కనకయ్య వ్యవహరించారు. గ్రామంలోని భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. అన్నదాన సేవలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు బోనాల వెంకటేష్, సోమయ్యగారి అశోక్, చెట్టి మల్లయ్య, బోనాల మల్లికార్జున్, అరుణ్ తదితరులు పాల్గొని సమన్వయం చేశారు. భక్తులు ఉత్సాహంగా వినాయక స్వామి దర్శనం చేసుకొని అన్నదానం స్వీకరించారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

### - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ - వినాయక మండపాల వద్ద షీ టీం ప్రత్యేక నిఘా

### - మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్ తెలిపారు. మహిళలపై జరిగే నేరాలకు "జీరో టాలరెన్స్" విధానాన్ని అమలు చేస్తామని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ముఖ్యంగా వినాయక ఉత్సవాల సందర్భంగా కోలాటం, ఊరేగింపుల వద్ద షీ టీమ్స్ ప్రత్యేక నిఘా ఉంచుతాయని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిం చినా, అభ్యంతరకర ఫోటోలు లేదా వీడియోలు తీసినా వెంటనే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నా యని సీపీ తెలిపారు. విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైన ప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. కాలేజీలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు లేదా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. షీ టీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 24 గంటల పహారా కొనసాగుతుందని, తక్షణమే ఫిర్యాదులకు స్పందిస్తామని సీపీ అన్నారు. గత నెలలో 24 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సోషల్ మీడియాలో (ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్) ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసేటప్పుడు మహిళలు తమ వ్యక్తిగత భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



ఎవరైనా వేధింపులకు గురైనప్పుడు నేరుగా సంప్రదించదలేనివారు 8712670759 నెంబర్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని సీపీ స్పష్టం చేశారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలు T. SAFE APPను ఉపయోగించుకోవాలని, ఇది వారి ప్రయాణంలో భరోసా ఇస్తుందని సీపీ తెలిపారు. మహిళలను ఇబ్బందులకు గురి చేసిన వారికి కఠిన శిక్ష తప్పదని సీపీ గౌస్ ఆలం పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ మహా గర్జన విజయవంతం చేయాలి

### - మంద కృష్ణ మాదిగ

**సూర్య, వేములవాడ:3**

వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో సోమవారం మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించారు. వికలాంగుల హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ సడిమెల శోభా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొని, పెన్షన్ల హామీ నిలబెట్టు కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. వికలాంగులకు పెన్షన్ 6000, వృద్ధులకు, వితంతులకు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులకు, డయాలసిస్ రోగులకు పెన్షన్ 4000 ఇవ్వాలని కండరాల క్షీణత కలిగినవారికి 15 వేల పెన్షన్ ఇవ్వాలని గతంలో కోరానని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా నేటికి 40 లక్షల పెన్షన్ దారులను మోసం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పుతున్న



కాంగ్రెస్ పార్టీని నిందించ వలసిన ప్రతిపక్ష నేత కేసిఆర్ మౌనంగా ఉంటున్నాడంటే దొరకు పెన్షన్ దారుల సమస్యలు అక్కర్లేదన్నట్టు ఫామ్ హౌస్ లో ఉంటు కెసిఆర్ దొంగ వ్యవహారాన్ని 40 లక్షల పెన్షన్ దారులు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో నిర్వహించే మహా గర్జన సభలో వేములవాడ నియోజకవర్గం నుండి పెన్షన్ దారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీసి మరి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మహా గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి మాదిగ, ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, గుండ తామస్ మాదిగ, ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎనుగందుల బిక్షపతి మాదిగ, జింక శ్రీధర్ మాదిగ, సామర్ల ప్రతాప్ మాదిగ,సాహిత్య, దేవరాములు, దెయ్యాల నారాయణ మాదిగ, మరియు వికలాంగులు, వృద్ధాప్యులు, వితంతులు, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సప్తగిరి కాలనీ ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్**



సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి పాఠశాలలను ఖాళీగా ఉన్న స్థానిక ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఖాళీగా ఉన్న సప్తగిరి కాలనీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని ఆధునీకరించారు. ఈ భవనంలో సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించనున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ భవనాన్ని పరిశీలించారు. ఆధునీకీకరణ పూర్తి పనులు పూర్తయినందున వెంటనే అద్దె భవనంలో కొనసాగుతున్న సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ ప్రభుత్వ భవనంలోకి మార్చాలని ఆదేశించారు. విశాలంగా ఉన్న ఈ భవనంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, శుక్రవారం సభ నిర్వహించాలని సూచించారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్సీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్ట్రర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత క్రమశిక్షణతో పనిచేస్తే గుర్తింపు

### - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య, కోరుట్ల టౌన్**

ఉద్యోగ బాధ్యతలను నిబద్ధత,క్రమశిక్షణతో నిర్వర్తిస్తే అటు ప్రజల్లో,ఇటు అధికారుల్లో మంచి గుర్తింపు వస్తుందని దురిశెట్టి మనోహర్ విద్యుత్ శాఖ డీఈగా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో టీజీ ఎంపీడీసీఎల్ డీఈ ఎలక్ట్రికల్ ఉద్యోగి దురిశెట్టి మనోహర్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దురిశెట్టి మనోహర్ తన ఉద్యోగ బాధ్యతలు నిబద్ధతతో,క్రమశిక్షణతో పనిచేసి విద్యుత్ శాఖలోనే ఆదర్శంగా నిలిచారని,ఆయన చేసిన కృషి,అంకితభావం సిబ్బందికి ప్రేరణగా,ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి తనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తమకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా, నిర్వర్తిం చాలని తద్వారా ప్రజల నుంచి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి మనోహర్ కుమారుడు ఐఏఎస్ అధికారి దుర్శెట్టి అనుదీప్,పలువురు అధికారులు,సహోద్యోగులు బంధువులు పాల్గొని మనోహర్ కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.



# సాగు"నీటి రంగ" ముఖచిత్రాన్ని మార్చేసిన " కాళేశ్వరం ప్రాజెక్టు "

**- కుంగిన పిల్లర్ రిపేర్ చేయకుండా కాంగ్రెస్ కుళ్ళు రాజకీయాలు -రైతుల సమస్యల పరిష్కారం కన్నా రాజకీయాల దాడులపైనే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి**

**- కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు ఎప్పుడు కలుగుతుందో? - కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణా వందేళ్ల భవిష్యత్**

**- తెలంగాణా తల్లి విగ్రహానికి జాలాభిషేకం - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామంలో తెలంగాణా తల్లి విగ్రహానికి గోదావరి నీళ్లతో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జలాభిషేకం చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అన్న దేశ అత్యున్నత న్యాయస్థానం సాగు ముఖ చిత్రమే మారిందనే గతంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసి, నాయకుల చెంప చెల్లుమనిపించిన కాంగ్రెస్ విష ప్రచారం..విమర్శలు మానుకొని ఇప్పటికైనా ఎత్తిపోతల పథకం ప్రాధాన్యతను గుర్తించి, కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రాజెక్టును వినియోగంలోకి తేవాలని సుంకె డిమాండ్ చేసారు. దేశ అత్యున్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యతకు అద్దం పడుతున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విచారణ సందర్భంగా జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ చేసిన వ్యాఖ్యలు కాళేశ్వరం గొప్పతనానికి మరిచిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ 'తెలంగాణలో ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేశారు. దీనివల్ల కొన్ని వేల ఎకరాల్లో సాగు జరుగుతున్నదని వంద శాతం నిజమని, తెలంగాణ వరి సాగులో ఎంతో పురోభివృద్ధి సాధించింది'నిజం కదా అన్నారు. నిజానికి ఈ ప్రాజెక్టు



జాతికి అంకితం చేసిన 2019-20లోనే 61.66 టీఎంసీల నీటిని ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తిపోసిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు చూసుకుంటే.. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా సుమారు 190 టీంఎసీలకు పైగా ఎత్తిపోశారని, దాని ఫలితంగానే రాష్ట్రంలో సాగునీటి ముఖచిత్రం మారిందని అన్నారు. ఈ నేపథ్యంలో ఇకనైనా విమర్శలు మానుకొని, మేడిగడ్డకు పూర్వవైభవం తెచ్చి ప్రాజెక్టును రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేసారు. నోటీసులు కాదు.. రైతులకు అండగా నిలువండని, కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం గురించి దేశ అత్యున్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సర్కారు పరిగణలోకి తీసుకోని, రాజకీయ ప్రయోజనాలకన్నా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా చేసుకొని ప్రాజెక్టును వెంటనే పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టాలని అన్నారు. విమర్శలు నోటీసుల వంటివి మానుకొని ప్రపంచ గుర్తింపు పొందిన ప్రాజెక్టుకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు. కాళేశ్వరం నీళ్లతో సిరిసిల్ల వేములవాడ లాంటి మెట్టప్రాంతాలు సస్యశామలం అయ్యాయని, ఇప్పుడు కాళేశ్వరం జలాలు రాకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. సాగుభూములు బీడుగా మారుతున్నాయని మళ్లీ సమైక్య కాలం నాటి పరిస్థితులు రాక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ నుంచి ఎగువ ప్రాంతానికి నీటిని ఎత్తిపోసే కార్యక్రమం చేపట్టాలని. రైతులకు అండగా నిలువాలి అని అన్నారు నోటీసులు విమర్శలను ఇటు రాజకీయ పరంగా అటు చట్టపరంగా ఎదుర్కొనే సత్తా సామర్థ్యం బీఆర్ఎస్కు ఉన్నాయి. అయితే మా పార్టీ తపన పోరాటం అంతా కాళేశ్వరానికి పూర్వవైభం తెచ్చి.. రైతులకు అండగా నిలువడమే అందు కోసం ఏ పోరాటానికైనా బిఆర్ఎస్ సిద్ధంగా ఉంటుంది అని ఈ సందర్భంగా అన్నారు. కుంగిన పిల్లర్లను మరమ్మతు చేసి నీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కన్నా రాజకీయ దాడులపై దృష్టి పెట్టడం ప్రజలకు మేలు కాదని ఆయన ఎద్దేవా చేశారు.

## గణేష్ మండపాల వద్ద పోలీస్ ల తనిఖీలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని గణేష్ మండపాల వద్ద జిల్లా ప్రత్యేక పోలీ స్ బృందం సోమవారం ముందస్తు తనిఖీలు చేపట్టింది.గణేష్ నవరా త్రోత్సవాలు సందర్బంగా మండ పాల వద్ద అసాంఘిక శక్తులు ఎటువంటి విధ్వంసకర సంఘట నలకు పాల్పడకుండా ముందస్తు తనిఖీలు చేసినట్లు ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపారు.రాత్రి పూట గణేష్ మండ పాల వద్ద వాలంటీర్లు తప్పకుండ పాడుకోవాలని సూచించా రు.అలాగే రాబోయే నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు

**- టీజేఏసీ**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు నల్లబ్యాడ్జీలు, నల్లటి షర్టులు ధరించి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా తెలంగాణ ఎంప్లాయి స్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సుమారు 200 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "పెన్షన్ భిక్ష కాదు, ఉద్యోగుల హక్కు. 30-35 ఏళ్లు సేవ చేసిన తర్వాత ఇచ్చే పెన్షన్ సామాజిక భద్రత" అని అన్నారు. ఉద్యోగుల హక్కులు పరిరక్షించాలని, బయోమెట్రిక్/ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌లతో అవమానపరచరాదని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్య క్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్, టిఎన్జీవోల జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, దాసరి లింగయ్య, టీచర్ల సంఘం నాయకులు రఘు, శంకర్ రెడ్డి, రవీంద్ర చారి, కరుణాకర్ రెడ్డి, టిఎన్జీవోల నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, ఇరుమల్ల శారద, సబితా, రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్ భరద్వాజ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గోవిందపటి శ్రీనివాస్, అజ్గరుద్దీన్, రమేష్ గౌడ్, వెలిచాల సుమంత్ రావు, కరుణాకర్, లవ్‌కుమార్, బైరి శ్రీనివాస్, రాజేశ్వరరావు, కమలాకర్, రాజేందర్ రాజు, కోట రామస్వామి, శంకర్, శ్రీనివాస్, హరిప్రియ, శైలజ, శారద, టిటియు నాయకులు ఆదర్శం రెడ్డి, గంప చంద్రశేఖర్, ఈశ్వరయ్య, రామ్మోహన్, రోహిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10వ తేదీన ఇబ్రహీంపట్నం మండల పాఠశాలల క్రీడలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం ఎంఆర్సి భవనంలో ఎంఈఓ బండారి మధు అధ్యక్షతన మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల క్రీడల తేదీలను ఖరారు చేశారు. సెప్టెంబర్ 10వ తేదీన అండర్ 14 అండర్ 17 బాలురకు కబడ్డీ ,కోకో ,వాలీబాల్ పోటీలు 11వ తేదీన అండర్ 14 ,అండర్ 17 బాలికలకు కబడ్డీ ,కోకో ,వాలీబాల్ పోటీలు 12వ తేదీన అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు .ఈ క్రీడలు ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అండర్ 14 లో పాల్గొనే విద్యార్థులకు 01-01-2012 తర్వాత జన్మించిన వారు అండర్ 17 లో పాల్గొనే విద్యార్థులకు 01-01-2009 తర్వాత జన్మించిన వారు జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు .మిగతా వివరాలకు రాజు పిడి 9441183035, రవి పిడి 9490683248 ను సంప్రదించాలని సూచించారు ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం రాజన్న మరియు వర్షకొండ పిడి పి అనిత, కేజీబీవీ పిఈటి సిహెచ్ సరిత, ఇతర పి ఈ టి, పి.డి లు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని నెరవేర్చిన కాంగ్రెస్

**-మంగళపల్లిలో సీఎం, మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం**

**సూర్య కోనరావుపేట**



రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎన్ని కల సమయంలో గ్రామానికి తారు రో డ్డు వేయిస్తానని ఇచ్చిన హామీని నెరవే ర్చడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల ఫోటోలకు పాలా భిషేకం చేశారు. తమ 30 ఏళ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వంతో నెరవే రిందని, తమ గ్రామానికి తారు రోడ్డు వేసి మా ఊరికి రవాణా సౌకర్యం కల్పించ డం ఆనందంగా ఉందని గ్రామస్తులు సంబరాలు చేసుకున్నారు. కోనారావు పేట మండలంలోని మారుమూల గ్రామ మైన మంగళపల్లి గ్రామానికి గత 30 ఏళ్లుగా తారు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షు డు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు నాగభూషణం, ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాలరాజు, జిల్లా నాయకులు రుక్మిణి,భాస్కర్ రావు,బాదినేని బాలరాజు, సురేష్, ఉప్పుల గంగయ్య, ఎర్రవెల్లి విజయ్,మల్లేశం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోసం తరలిన ఉపాధ్యాయులు

**సూర్య, హుజురాబాద్**



సిపిఎస్ రద్దు కోసం హైదరాబాద్ లో జరిగే మహా ధర్నాకు సోమవారం హుజురాబాద్ నుండి భారీ సంఖ్యలో పిఆర్టియు(టీఎస్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్బ ంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం. రాములు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుం దని, అందువల్లనే ప్రభుత్వం తీరును నిరసిస్తూ హైదరాబాద్ లో ధర్నా తలపెట్టినట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ డివిజన్ నుండి భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు ధర్నా విజయవంతానికి తరలి వెళ్ళినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు నాయకులు భాగ్యరేఖ, సహదేవ్, సత్యం, బండ రాజిరెడ్డి, కొండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దాసు రఘురాం గారికి ఘన నివాళి

**సూర్య కొత్తపల్లి**



బీసీ రాజ్యాధికార సమితి జాతీయ అధ్యక్షులు దాసు సురేష్ తండ్రి మాజీ సబ్ ఇన్స్పెక్టర్ దాసు రఘు రాం గారి చిత్రపటానికి పూల మాల వేసి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ హనుమకొండ లోని వారి నివాసంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు గణేష్ వంశీ తదితరులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ల ఆమోదంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదించడానికి హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో చర్చించి ఆమోదించడాన్నీ హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంమని ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలపడం అర్హనీయమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం హర్షణీయమన్నారు. ఈ రిజర్వేషన్ వల్ల విద్యా ఉద్యోగ అవకాశాల్లో, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ లభిస్తుందని అన్నారు.బీసీ రిజర్వేషన్ కు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకొని సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణఉద్యోగ, ఉపాధ్యాయ,గెజిటెడ్,పెన్షనర్స్,కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు నల్ల చొక్కా, నల్ల బ్యాడ్జిలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తా మని మేనిఫెస్టోలో పొందుపరిచారని దాని ప్రకారం ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.కేంద్ర ప్రభు త్వం తీసుకువచ్చిన ఈ జీవో వల్ల ఉద్యోగులు నష్టపోతున్నారని అన్నారు. ఐదు సంవత్సరాలు పాలించే ఎమ్మెల్యే ఎంపీలకు పెన్షన్ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం 30 సంవత్సరాలు చిరు ఉద్యోగిగా పనిచేస్తున్న వారికి ఎందుకు పెన్షన్ ఇవ్వారని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాలు తిరిగి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.వన్ నేషన్ వన్ పెన్షన్ విధా నాన్ని అమలు చేయాలని వారు కోరారు.నిరసన కార్యక్రమం అనంతరం హైదరాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభకు ఉద్యోగులంతా తరలి వెళ్లారు.

# మోడల్ స్కూల్లో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

**సూర్య,రాయికల్**

మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్‌లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్లు,ఫిజికల్ డైరెక్టర్లు,అటెండర్లు,వాచ్మెన్లకు గత ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదనీ, దీనివల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పనికి తగిన సమాన వేతనం కూడా ఇవ్వకుండా, ప్రస్తుతం శ్రమదోపిడీకి లోనవుతున్నామని, ఇప్పటికే చిన్న జీతాలతో కుటుంబ పోషణ



సాగిస్తున్న సిబ్బందికి జీతాలు కూడా ఆరు నెలలుగా రాకపోవడంతో తీవ్ర సంక్షోభంలోకి కొన్ని కుటుంబాలు బతుకుదెరువు కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితికి కూడా దారి తీసిందన్నారు.ప్రస్తుతం స్కూలుకు రాక ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు కూడా భరించలేని స్థితి ఏర్పడిందనీ,ఈ నేపథ్యంలో, సెప్టెంబర్ 1 నుండి జీతాలు అందేవరకు స్కూల్‌కు హాజరు కాకుండా నిరసన వ్యక్తం చేయాలని వారు నిర్ణయించారు.ఈ నిర్ణయం మోడల్ స్కూల్‌ల నిర్వహణపై తీవ్ర ప్రభావం చూపనుందనీ, ప్రతీ మోడల్ స్కూల్లో సగటున 700 మంది విద్యార్థులు ఉన్నారనీ,కానీ వారి నిర్వహణకు కేవలం ఒక్క పిడి, ఒక్క కంప్యూటర్ ఆపరేటర్,ఒక్క అటెండర్, ఒక్క వాచ్మన్ మాత్రమే ఉన్నారనీ,వీరి లేకుండా స్కూల్ నిత్య చర్యలు సక్రమంగా కొనసాగడం కష్టంగా మారుతుందన్నారు.ఈ సమస్యను గమనించిన తల్లిదండ్రులు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసున్నారనీ, మోడల్ స్కూల్‌లలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని, ఔట్సోర్సింగ్ సిబ్బందికి తక్షణమే వేతనాలు విడుదల చేయాలని సంఘ నాయకులు కోరారు.

## అసంపూర్తిగా ఉన్న పంప్ హౌస్ కాలువలు వెంటనే పూర్తి చేయాలి

**- ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతి పత్రం అందజేషిన ఏలేటి నర్సింహా రెడ్డి**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పోతారం, సూరంపేట పంప్ హౌస్ పరిధిలో అసంపూర్తిగా వున్నా కాలువల నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేసి రైతుల సమస్యలను పరిష్కరించవలసిందిగా ఈరోజు కలెక్టర్ కి ప్రజావాణి లో వినతి పత్రం అందజేశారు. గత ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే గెలిచిన 6నెలల్లో కాలువల పనులు పూర్తి చేస్తా, రైతుల కష్టాలను తొలగిస్తా" అని హామీ ఇచ్చినప్పటికీ, ఈ రోజు వరకు పనులు ఏవీ జరగకపోవడం రైతుల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నట్లుగా కాలువలు అసంపూర్తిగా వదిలేయబడటంతో పంటలకు నీటి సరఫరా లోపించి రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటున్న ఈ సమయంలో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి కాలువల పనులు పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల ఐక్య రైతు వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహా రెడ్డి పాల్గొనగా, వారితో పాటు రేకులపెల్లి తిరుపతి రెడ్డి, రాచకొండ చందు, అక్కినపెల్లి నరేష్ మరియు మొగిలి వెంకటేష్ హాజరయ్యారు.

## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికిన డాక్టర్ పేట భాస్కర్

**సూర్య కోరుట్ల టౌన్**



వికలాంగులు చేయుత పెన్షన్ దారుల కోరుట్ల నియోజకవర్గ సమావేశానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ మొదటిసారి కోరుట్లకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ వికలాంగులతో కలిసి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.కోరుట్ల జి ఎస్ గార్డెన్‌లో సోమవారం జరిగిన వికలాంగుల పెన్షన్ పెంచాలని వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళ హక్కుల సాధనకై సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ విజయవంతం కై జరిగిన సన్నాహక సభలో పాల్గొన్న మంద కృష్ణ మాదిగ సుదీర్ఘ ప్రసంగం చేశారు.భారీ ఎత్తున వికలాంగులు, మహిళలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు విడుదల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం విషయంలో కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని బిజెపి నాయకులు ఆరోపించారు. అక్రమ అరెస్టులు ఆపాలని, గత ప్రభుత్వం లాగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతుందని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో గూడెపు జనార్దన్ రెడ్డి, చల్ల చంద్రమౌళి, సకినపల్లి శంకరాచారి, రామగిరి మహేందర్ ,ఏదునూరి వెంకటేశ్వర్లు, జంగా కిరణ్ రెడ్డి, కూస రాజు,మంద రాంరెడ్డి, మామిడి హరి తదితరులు ఉన్నారు.

## అవార్డు గ్రహీత బండ శంకర్‌ని అభినందించిన మాజీ మంత్రి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్‌లో సోమవారం జననీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అవార్డు గ్రహీత బండ శంకర్‌ని మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి అభినందించారు. ఇటీవల పంజాబ్ లోని చండీగఢ్ లో గల రాడిషన్ హోటల్లో పంజాబ్ గవర్నర్ గులాబ్ చాంద్ కటారియా చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం జగిత్యాల జిల్లాకే గర్వకారణం అన్నారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరిన్ని అవార్డులు సాధించుకుంటూ జగిత్యాల జిల్లాకుజాతీయస్థాయిలో వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తమోహన్, జగిత్యాల బ్లాక్ అధ్యక్షులు గాజంగి నందయ్య, నిజామాబాద్ పార్లమెంటరీ పార్టీ లీగల్ సెల్ ఇన్చార్జ్ గుంటి జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, మాజి సర్పంచులు చందా రాధా, కిషన్ రావు, జున్ను రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెపు మొగిలి, యువజన, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల నమోదు తప్పనిసరి

**- మండల వ్యవసాయ అధికారి కే. మహేష్**

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రైతులకు ప్రభుత్వం నుండి పంట నమోదు కార్యక్రమం ప్రారంభించబడినదని, దానిలో భాగంగా మండలంలోని రైతులందరూ తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ యొక్క పంటను నమోదు చేయించుకోవాల్సిందిగా ఎండపల్లి మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా ఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంటల నమోదు చేయడం జరుగుతుందని.. వరి, పెసర, పత్తి మొదలగు పంటలను రైతుల నమోదు చేసుకోవాలని వారి కోరారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలి

**- జిఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఏపిఎ డివిజన్ లో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి ఆగస్టు నెలలో నిర్దేశించిన 1.60 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.12 లక్షల టన్నులు అనగా 08 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని, అదేవిధంగా 0.13 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు.ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

## రాంనగర్ గణేష్ మండలి సభ్యుల అన్నప్రసాదం వితరణ

**సూర్య మెట్‌పల్లి**



వినాయక నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా పట్టణంలోని రాంనగర్‌లో రాంనగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం యూత్ సభ్యులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు భక్తులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడు ప్రజలందరి విఘ్నాలను తొలగించి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించేలా దీవించాలని వినాయకుడిని కోరుకున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ గణపతి వద్ద అన్నప్రసాద వితరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్‌లో వినాయక నవరాత్రులు పురస్కరించుకొని ప్రతిష్టించిన గణపతి వద్ద సోమవారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జగిత్యాల పట్టణంలోని మా కామాఖ్య హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చైతన్య సుధ, హాస్పిటల్ ఎండి నరహరి ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాదం స్వీకరించారు. టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు పర్యవేక్షణలో జరిగిన ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యుడు సంబు రాజిరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య, సీనియర్ పాత్రికేయులు టివి సూర్యం, కొత్తూరి మహేష్ కుమార్, ఎల్లాల రాజేందర్ రెడ్డి, శంకర్ శర్మ, మదన్మోహన్, శశి, నారాయణ రెడ్డి, లక్ష్మా రెడ్డి, సత్యం, వంశీ, రాజేష్, హరీష్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని భీమునిదుబ్బ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు భీమునిదుబ్బ యూత్ సభ్యులు జువ్వాడి నర్సింగరావును శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు,ఏంబేరీ నాగ భూషణం,అడ్వకేట్ కస్తూరి రమేష్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటాన్ని చింపిన వారిని కఠినంగా శిక్షించాలి

**సూర్య పెగడపల్లి**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని చింపిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి లక్ష్మీరాజం అన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలోని కమాన్ వద్ద ఉన్న అంబేద్కర్ చిత్రపటాన్ని గుర్తుతెలియని వ్యక్తులు చింపిన వేశారని, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు లక్ష్మీరాజం తెలిపారు. అంబేద్కర్ చిత్రపటాన్ని చంపిన వ్యక్తులను వెంటనే గుర్తించి వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు.లక్ష్మీరాజం దళిత సంఘాల నాయకులు తడగొండ సంతోష్,భార్గవ్, చేనల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోర్‌కి కేరఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెబుతారు

## - కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురమళ్ళ శ్రీనివాస్ పురమళ్ళ లలిత ఇటు బొమ్మకల్లో ఓటు హక్కును కలిగి వున్నారు. ఇటు కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకులలో ఓటు హక్కు ఇద్దరి దంపతులవి నమోదు చేసుకోవడం గూర్చి ఆర్డిఓ ఎంపీడీవో కి మరియు ఎమ్మార్వో కి ఫిర్యాదు చేశారు.దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి గగ్గోలు పెడుతున్నారు కానీ మరి ఈ నాయకులు చేస్తున్న పని ఏమిటి మరి ఆ నాయకుడికి ఏ ఉద్దేశంలో మాకు తెలియదు. ఈ ఆలోచనలతో తెలియదు కానీ రెండు గతంలో ఎన్నోసార్లు బొమ్మకల్ కేంద్రంగా ఓటు హక్కును వినియోగించుకున్న శ్రీనివాస్ లలిత మరి హఠాత్తుగా ఇరుకుల గ్రామంలో నమోదు చేసుకోవడం దానికి అధికారులు ఎంక్వయిరీ లేకుండా చుట్టుపక్కల వాళ్ళని ఎంక్వయిరీ చేయకుండా ఓటు హక్కును కల్పించడం కల్పించారు. కలిగిస్తున్నది దొంగ ఓట్లని డబుల్ ఓట్లని చనిపోయిన ఓట్లని మీరు వ్యక్తిగతంగా పర్యవేక్షించి డిలీట్ చేయించవచ్చు కదా తప్పును సవరించొచ్చు కదా మరి ఎందుకు గమనించడం లేదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాము గతంలో వాస్తవానికి ఎలక్షన్ కమిషన్ ఎవరిపై ఆధారపడి ఉంటుంది గ్రామ అధికారి నుండి జిల్లా అధికారి పై ఆధారపడి కమిషన్ పనిచేస్తుంది . ఎలక్షన్ కమిషన్ కి సపరేటు అధికారులు అంటూ ఎవరు ఉండరు వీరిని ఉపయోగించుకొని మాత్రమే ఎలక్షన్ ప్రక్రియ మొదలు పెడుతుంది మరి అందులో భాగంగా గతంలో డబల్ ఓట్లు ఉన్నవారికి డూప్లికేట్ ఓటు అనే ఒకటి రావడం జరిగింది అని అన్నారు. అందులో చనిపోయిన ఓటు హక్కు డూప్లికేటుటకు రెండు మెన్షన్ చేయడం జరిగింది అని తెలిపారు. బ్లాక్ మార్క్ తో మరి ఇక్కడ ఓటు చూడండి ఆ బూతులో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఒకరు కాదు ఏకంగా ఇద్దరు ఏజెంట్లుగా కూర్చుంటారు స్వతంత్ర అభ్యర్థి పాములు తీసుకొని వారిని కాంగ్రెస్ పార్టీ వైపు చూసే విధంగా స్వతంత్ర అభ్యర్థి ఏజెంట్గా ఎలక్షన్ లో కూర్చుంటారు అలాంటప్పుడు మరి ఏజెంట్ కి ఫామ్ ఇవ్వడం జరుగుతుంది ఈ నోట్లు పోలాయి మేము సీలింగ్ చేస్తున్నాము మరి సీలింగ్ చేసే క్రమంలో గాని ఓట్ల వేసే క్రమంలో కానీ వీరికి డబల్ ఓటక్కు వినించుకున్న వ్యక్తి కూడా ఎందుకు కనబడలేదు. చనిపోయిన వ్యక్తి ఎందుకు కూడా ఓటు హక్కు వినియోగించుకోలేదు సమాధానం మీ ప్రశ్నలోనే ఉన్నది కాబట్టి రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలైన ఏజెంట్ల పై నమ్మకం లేదా నాయకుల పై నమ్మకం లేదా అని ప్రజలు అనుకుంటున్నారు ఎందుకంటే ప్రతి బూతుల ముగ్గురు నలుగురు కూర్చున్నప్పుడు కూడా డబల్ ఓట్లను చనిపోయిన వచ్చి ఓట్లు ఎలా వేస్తారు. వేసేటప్పుడు ఫామ్ 16 ఇస్తడు ఎన్నోట్లు పడ్డాయి ఎన్నో ఓట్లకి ఎన్నో ఓట్లు పడ్డాయి అని దానిని తిరిగి ఎంపీ ఎలక్షన్ కౌంటింగ్ కేంద్రం వద్ద లేదా ఎమ్మెల్యే కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏజెంట్లు కార్యకర్తలుగా ఏజెంట్లు వాళ్ళ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏజెంట్ సంతకాలు ఉంటాయి వాటిని కన్ఫామ్ చేసుకోండి సంతకాలు పెట్టితేనే ఆ బాక్స్ ఓపెన్ చేయడం జరుగుతుంది. గమనించాలి దీనికి తెలుగు హంతులైన కాంగ్రెస్ పార్టీ నాయకులూ వత్తాసు పలకడం అన్నీ తెలిసి కూడా ఈ యొక్క ఇంత చిన్న విషయాన్ని పెద్దదిగా మార్చాలి అనుకోని తప్పకుండా మీ గాలి తీసుకుంటున్నారు. దీనివల్ల మీకు ఒరిగేది కూడా ఏమీ లేదు అంతేకాకుండా గతంలో ఇటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్షన్ ప్రక్రియను మిషన్ ద్వారా కాకుండా లెటర్ ద్వారా కాగితాలపై ఎలక్షన్ నిర్మించాలని అనుకుంటారు. వ అధికారులు వెంటనే స్పందించి ఇరుకులలో ఉన్న వారి ఓటు హక్కుని తొలగించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు గాండ్ల గోపాల్ బీజేవై మండల అధ్యక్షుడు కూకట్ల రమేష్ కిషోర్ మోర్చా మండల అధ్యక్షుడు గుర్రం కమలాకర్ రెడ్డి మండల లీగల్ టీం కన్వీనర్ బలుసుల అనిల్ మండల కార్యవర్గ సభ్యులు దాసరి శ్రవణ్ రెడ్డి, దూడం రమేష్, పంది శ్రీనివాస్, రేగుల రమేష్, నవీన్ రెడ్డి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 269 దరఖాస్తులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 269 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను సమీక్షించారు. ప్రజావాణిలోని అన్ని పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు.

**- జిల్లా అధికారులతో సమావేశం**

ప్రజావాణి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. 15 సంవత్సరాలు నిండిన బాలికలు, 50 సంవత్సరాలు పైబడిన మహిళలు, దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని డిఆర్డిఓ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో చదివే బాలికలను ఈ సంఘాల్లో చేరేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ముఖ గుర్తింపు హాజరును ఉపాధ్యాయుల సాధారణ సెలవులతో సోమవారం నుండి లింక్ చేయాలని అన్నారు.మండల ప్రత్యేక అధికారులు అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి వసతులు, సౌకర్యాల నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, స్థలాల వివరాలను సమర్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంలో అర్హులంతా లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఎంజెపి పాఠశాలను సందర్శించిన అధికారులు

### - పాఠశాలలో హెల్త్ క్యాంపు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినీలను ఎలుకలు కరిచిన సంఘటనతో సోమవారం పలువురు అధికారులు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ఆర్సీఓ అంజలి, హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, ఎంఈఓ భూపతి శ్రీనివాస్ లు సందర్శించారు. ఎలుకలు కరిచిన బాలికలను పిలిచి పలు విషయాలను అడిగి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి గురుకుల పాఠశాలలో చదివే పిల్లలందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యం పాలు కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. పిల్లల సంరక్షణ పట్ల ఉపాధ్యాయ బృందం తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత సక్రమంగా ఉండే విధంగా సిబ్బంది చూసుకోవాలని, తగిన చర్యలు ప్రిన్సిపాల్ తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్య విషయంలో, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించడం చేయరాదన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ఉన్న గదులన్నిటిని పరిశీలించి ప్రిన్సిపాల్ కు పలు సలహాలు, సూచనలు వారందరు. ఈ కార్యక్రమంలో డాక్టర్, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, జిల్లా ఆరోగ్య సలహాదారు పంజాల ప్రతాప్, పలువురు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### - ప్రజలు వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**సూర్య మెట్‌పల్లి:-**



నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, సిసి ఫుటేజ్ ఆధారంగా నేరాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలను, కమాండ్ కంట్రోల్ రూమ్ ను పోలీస్ స్టేషన్ లో ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని ప్రతి వీధి, ప్రతి వాణిజ్య కేంద్రం, ప్రతి ముఖ్య కూడలి సీసీ కెమెరాల కనిపిస్తే, నేరాలు అరికట్టే అవకాశం పోలీసులకు లభిస్తుందని అన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాల గుర్తింపు, నిందితుల అరెస్టు, ట్రాఫిక్ నియంత్రణలో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుంద న్నారు.ఈ సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖ కు సహకరించి త్వరితగతిన ఏర్పాటు చేసిన కృషి చేసిన స్థానికులను జిల్లా ఎస్పీ అభినంది ంచి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మెట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించినప్పుడు వెంటనే 100 నెంబర్ కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రవ ంలో డిఎస్పీ అడ్లూరి రాములు, మెట్‌పల్లి, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ లు అనిల్, సురేష్ బాబు,మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఎస్సై లు కిరణ్ కుమార్, అనిల్ కుమార్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్య మానేరు జలాశయానికి పసుపు కుంకుమ పూలు చల్లి పూజలు

### - బిఆర్ఎస్ నాయకులు

**సూర్య బోయినపల్లి**



మండలం కొదురుపాక మధ్య మానేరు జలాశయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా కొదురుపాక చౌరస్తా నుండి కొదురుపాక పాత గ్రామం వైపు ఉన్న మధ్య మానేరు కు ర్యాలీగా వెళ్లి మొదట మధ్య మానేరు జలాశయానికి పసుపు కుంకుమ పూలు చల్లి పూజలు చేసి అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి అమరుల స్థూపానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొండూరి రవీందర్రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెలదీస్తుందన్నారు కాళేశ్వరం తోనే మధ్యం మానేరు జలశయానికి నీళ్లు చేరుకొని ఇక్కడి నుండి అన్నపూర్ణ ప్రాజెక్టుకు పక్కనుండి కొండపోచమ్మ ప్రాజెక్టు వరకు నీళ్ళు తరలిపోతున్నాయని ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా అన్నారు. అసెంబ్లీలో హరీష్ రావు కేటీఆర్ కాళేశ్వరంపై మాట్లాడడంతో మంత్రులు నోరు మెదప లేకపోయారని అన్నారు .ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని అర్థం చేసుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సైనికుడుల పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మోసపూరిత వాగ్దానాలపై ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రవంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జెడ్పి చైర్ పర్సన్ లు తుల ఉమా, న్యాల కొండ అరుణ, గూడూరి ప్రవీణ్, మాజీ జెడ్పిటిసి కత్తెరపాక ఉమా కొండయ్య, మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య తదితరు ఉన్నారు .

## నేడు హుజురాబాద్‌లో బిఆర్ఎస్ ధర్నా

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పై, ఇతర నాయకులపై కక్ష సాధింపులకు పాల్పడుతూ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ ఈనెల 2వ తేది మంగళవారం హుజురాబాద్ పట్టణంలో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు బండ శ్రీనివాస్ తెలిపారు. హుజురాబాద్ ప్రాంతంలోని టిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల జీవనాడి

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును అపఖ్యాతిపాలు చేసిందని, ఎన్నికల హామీలను విస్మరించడానికి బీజేపీతో కలిసి కుట్ర పన్ను తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని ఈ కుట్ర జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దీనికి నిరసనగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లి విగ్రహానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల జీవనాడి అని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సుసంపన్నం చేయడానికి దీనిని నిర్మించిందని అన్నారు. ఇది లక్షల ఎకరాల భూమికి, అనేక జిల్లాల్లోని రైతులకు ప్రయోజనం చేకూర్చిందని ఆయన సమర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలించలేక, నీటిని అందించలేక పోతోందని విమర్శించారు. కాంగ్రెస్ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, మాజీ



ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అపకీర్తి పాలు చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టును సాకుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం ఇవ్వలేకపోయారని ఆయన పేర్కొన్నారు. సుంకిశాల, ఎస్ఎల్బీసీ, పోలవరం వంటి ప్రాజెక్టులు కుప్పకూలినప్పుడు కమిషన్లు ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్లకు స్వల్ప నష్టం జరగడంపై కమిషన్ ఏర్పాటు చేయడంపై స్పీకర్ ప్రశ్నించారని ఈశ్వర్ తెలిపారు. ప్రాజెక్టును నిర్మించిన ఎల్ అండ్ టి సంస్థ నష్టాన్ని సరిదిద్దడానికి ముందుకు వచ్చినా, కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు నిర్మించ బోయే బనకచర్ల ప్రాజెక్టు కోసం గోదావరి జలాలను అప్పగించడానికి రహస్య ఒప్పందంపై సంతకం చేశారని ఆరోపించారు. ఘోష్ కమిటీ నివేదిక తప్పులతడక అని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా అందించారని ఈశ్వర్ అన్నారు. తాము న్యాయస్థానాలను నమ్ముకున్నావని, చివరికి న్యాయమే గెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు, దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, టీఎస్పీఎస్ మాజీ చైర్మన్ చిరుమళ్ల రాకేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్స్ కోయద సతీష్ గౌడ్, నాయకులు లవన్ కుమార్, వెన్నం రవీందర్, బాలసాని నరేష్ గౌడ్, ఆవుల సంతోష్, పల్లె మధు, కాశి పాక వాసు, ముత్యం లక్ష్మణ్ గౌడ్, బైరం నటరాజ్, కుక్క మనోజ్ కుమార్, కడమంచి శివ, జావిద్, ముఖిమ్, నరసింహారెడ్డి, శ్రీనివాస్, కొమురయ్య, మహేందర్, శంకర్, లడ్డు, బాండు, రహీంతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంకా దొరకనిరైతు నాగయ్య ఆచూకీ....!

### - ఈ నెల 27 మానేరు వాగులో గల్లంతు

### - మానేరు పరివాహక ప్రాంతంలోఐదు బృందాల గాలింపు.

### - ఆరు రోజులుగా శోక సముద్రంలో కుటుంబం

సూర్య గంభీరావుపేట



బర్రెలను మేతకు తీసుకు పోయి వస్తుండగా నర్మాల ఎగువ మానేరు వాగులో ఈనెల 27న గల్లంతయిన రైతు పంపు కాడి నాగయ్య(45) ఆచూకీ ఇంకా దొరకలేదు. జిల్లా కలెక్టర్ ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. తహసిల్దార్ మారుతి రెడ్డి నేతృత్వంలో మానేరు నది పరివాహక ప్రాంతాలలో ప్రత్యేక బృందాలు జల్లెడ పడుతున్నాయి. నర్మాల నుండి మధ్యమానేరు దాక గాలింపు చర్యలు చేపడుతున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, ఎస్టి ఆర్ఎఫ్, పోలీసులు, జాలర్లు, నిరంతరం శ్రమిస్తున్న నాగయ్య ఆచూకీ మాత్రం దొరకలేదు.

**- శోక సముద్రంలో కుటుంబం..**

ఆరు రోజులైనా రైతు నాగయ్య ఆచూకీ లభించకపోవడంతో కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. నాగయ్య భార్య లక్ష్మి, కుమారుడు సాయికిరణ్ కూతురు మౌనిక బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## షార్ట్ ఫిలిం దర్శక నిర్మాతలను ప్రోత్సహించాలి

### - సమాజానికి ఉపయోగపడేలా షార్ట్ ఫిలిమ్స్ తీయాలి

### - లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథరెడ్డి

సూర్య చిగురుమామిడి



చిగురుమామిడి మండలం అరకాలపల్లెలో షార్ట్ ఫిలిం ను లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. అరకాలపల్లె బర్సాన షార్ట్ ఫిలిం సస్పెన్స్ థ్రిల్లర్ అనే షార్ట్ ఫిలిం అరకాల పల్లెలోని హనుమాన్ టెంపుల్ వద్ద లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి షార్ట్ ఫిలిం ఆర్టిస్టులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. షార్ట్ ఫిలిం ద్వారా గ్రామాల్లో ఉన్న యువత లో కలిగి ఉన్న ప్రతిభ బయటికి వస్తుందని యువతలో కళా నైపుణ్యం బయటికి తీయాలని యువతి యువకుల కలలను విస్మరించాలని లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి తెలిపారు. బర్సానా షార్ట్ ఫిలిం సస్పెన్స్ థ్రిల్లర్ షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుని సన్నివేశాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఈ షార్ట్ ఫిలింలో అరకాల పల్లె గ్రామస్తులు, యువకులు సన్నివేశాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామంలో తదితర పరిసర ప్రాంతాల్లో షార్ట్ ఫిలిం షూటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, గుణుకులపల్లె డిఓపి అనుమాండ్ల మణికంఠ రెడ్డి, హీరో- రాజేష్ కాదర్ల, హీరోయిన్ రవళి జినుకల, అసిస్ట్ డైరెక్టర్ కొమ్మెర నాగార్జున్ రెడ్డి, ఇంచార్జ్ అరకాల మహేందర్ రెడ్డి, ఆర్టిస్టులు గ్రామస్తులు అరకాల కనకవ్వ, అనుమండ్ల కనుకవ లక్ష్మి కొమెర భూపతిరెడ్డి గాదె రాజిరెడ్డి, గునుకుల శ్రీకాంత్ రెడ్డి, తదితరులున్నారు

## పద్మానగర్ జంక్షన్ పనుల్లో అక్రమాలు

### - కలెక్టర్‌కి ఫిర్యాదు

సూర్య కరీంనగర్



పద్మానగర్ జంక్షన్ పనులలో జరిగిన అక్రమాలపై, అలాగే అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు కార్పొరేషన్ కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ బండారి వేణు సోమవారం ఫిర్యాదు చేశారు. సరైన ఎస్టిమేట్ లేకుండా, వర్క్ స్లిప్ లేకుండా పనులు ప్రారంభించారని, తరువాత కాంట్రాక్టర్‌కు లాభం చేకూర్చేలా అంచనాలను పెంచి అప్రూవల్ తీసుకున్నారని ఆరోపించారు. గతంలో మాధవ కన్స్ట్రక్షన్స్ చేపట్టిన పనులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, అదే సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా రూ.1 కోటి విలువైన పనులు టెండర్ లేకుండా ఎక్స్టెన్షన్ ఇచ్చారని ఆయన తెలిపారు. అలాగే ప్రజాధనాన్ని దోచుకునే కుట్రలో భాగంగా భారీ అంచనాలు పెంచి బిల్లులు చెల్లించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారని విమర్శించారు. ఈ మేరకు 2025 జూలై 1న సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినా ఇప్పటి వరకు సమాధానం రాలేదని పేర్కొన్నారు ప్రజాధనాన్ని కాపాడుతూ, అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్‌తో పాటు ఆయనకు అండగా నిలుస్తున్న నగరపాలక సంస్థ డీఈ, ఏఈలపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని బండారి వేణు డిమాండ్ చేశారు.

## సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలి

### - ఎస్ఆర్ఆర్ కళాశాల సీపీఎస్ అధ్యాపకుల నిరసన

సూర్య కొత్తపల్లి



స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ అటనామస్ డిగ్రీ కళాశాలలోని సీపీఎస్ అధ్యాపకులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి సీపీఎస్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో సెప్టెంబర్ 1, 2004 తేదీన పాత పెన్షన్ స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ ఒకటవ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ సీపీఎస్ ని రద్దు చేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, ప్రభుత్వం పెట్టే భిక్ష కాదని సీపీఎస్ ఉద్యోగుల జీవితాలు గాలిలో దీపంలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యాపకుల యొక్క సామాజిక భద్రత, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ అధ్యాపకులు డాక్టర్ ఎం మల్లారెడ్డి డాక్టర్ ఆర్ రామకృష్ణ డాక్టర్ హర్ జ్యోత్స్నా డాక్టర్ బి సతీష్ కుమార్ డాక్టర్ బి చంద్రశేఖర్ డాక్టర్ బూర్ల నరేష్ డాక్టర్ కె అర్జున్ డాక్టర్ కె రాజేష్ బూర్ల వెంకటేశ్వర్లు డాక్టర్ బండి అశోక్ కట్టా వేణు డాక్టర్ పదాల తిరుపతి డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ రాజేశం డాక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఏరియాలో పర్యటించిన కోల్ మూమెంట్ ఈడి

సూర్య సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా లో కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్(ఐఆర్ టిఎస్)పర్యటించి సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆయనను ఘనంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు. అనంతరం ఈడి వెంకన్న జాదవ్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును పరిశీలించి, బొగ్గు రవాణా విధానాన్ని సమీక్షించారు. పర్యటనలో భాగంగా ఆయన గని ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఎలిగేడులో బీ జే పీ నాయకులు ముందస్తు అరెస్టు

సూర్య ఎలిగేడు



భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి ని ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యక్తిగత దూషణలు చేయడంతో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలని పిలుపు నివ్వడంతో సోమవారం బీ జే పీ నాయకులను ఎస్ ఐ తనుగుల సత్య నారాయణ ముందస్తుగా అదుపులో కి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బి జె పి మండల అధ్యక్షులు గాదె రంజిత్ రెడ్డి, జిల్లా నాయకులు గర్రెపెల్లి నారాయణస్వామిలు మాట్లాడుతూ వెంటనే రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వీరితో పాటు నాయకులు కొత్తిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, అడ్డగుంట తిరుపతి గౌడ్, రాయపాక మనోహర్, మల్లారపు అంజయ్య తదితరులు ఉన్నారు.

## ఛలో హైదరాబాదు చేయూత పెన్షన్ సభను విజయవంతం చేయాలి.

### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

సూర్య,రాయికల్



ప్రభుత్వంపై పెన్షన్ దారులు తాడో పేడో తెలుసుకునేందుకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ లో నిర్వహించనున్న ఛలో హైదరాబాదు చేయూత పెన్షన్ సభకు లక్షల మంది ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలనీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రాయికల్ మండల కేంద్రంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు 6000 వేలు, చేయుత పెన్షన్ దారులకు 4000 రూపాయలు సెప్టెంబర్ 8 లోపే పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సెప్టెంబరు 9న హైదరాబాద్ చేరుకొని ప్రభుత్వంను నిలదీస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో తాడోపేడు తెలుసుకుంటామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 9న హైదరాబాదుకి లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, రాయికల్ మండలం ఇంచార్జ్ నక్క సతీష్, కో ఇంచార్జి పొడేటి సునీల్, మండల అధ్యక్షుడు డొబ్బల వేణుగోపాల్, దివ్యాంగుల మండల అధ్యక్షులు సామల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, బొల్లె అనిల్, జిల్లా కార్యదర్శి సంగెపు మత్తు, మీసాల సాయిలు, బెక్కం వెంకటేష్, పాల్గొన్నారు.

# పరోపకారంతో మనిషి జన్మకు సార్థకత

**- సిఐ టి. కరుణాకర్**

**సూర్య, హుజురాబాద్**

మనిషి తన జీవితంలో ఇతరులకు సహాయపడడం అలవర్చుకోవాలని, పరోపకారంతో మన జన్మకు సార్థకత లభిస్తుందని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడలో మహాత్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవా అని ఎంతో మంది భావిస్తారని అన్నారు. మనిషిగా జన్మించినందుకు ప్రతి ఒక్కరూ చేతనైన



సహాయం చేయడం అలవర్చుకోవాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా యూత్ అసోసియేషన్ వారు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, అన్నదాన వితరణ కార్యక్రమం నిరంతరంగా చేయడం అభినందనీయమన్నారు. హుజురాబాద్ ఎస్ఐ ఎండి.యూనస్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో చేసిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న యూత్ సభ్యులు మరిన్ని మంచి కార్యక్రమాలను చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ యూత్ కార్యకర్తలు విడపు అనురాగ్, శివ సాయి, అనుదీప్, రవిచంద్ర, ప్రీతం, సాయి కృష్ణ, హర్షవర్ధన్, సాయి తేజ, పవన్, నిషిత్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చేస్తూ జీవితంలో 30యేళ్ళపాటు సేవకు అంకితమవుతున్న ఉద్యోగుల పెన్షన్ వర్తింపజేయకపోవడం దారుణమని రెవెన్యూ ఉద్యోగ సంఘాల జేఏసి నాయకులు అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేటులో రెవెన్యూ ఉద్యోగులు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ, పెన్షన్ అనేది ఉద్యోగుల గుండె వంటిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల వెంట ప్రభుత్వం ఉందనే భరోసా కల్పించాలని మహేష్ కోరారు. ఈ నిరసనలో నాయకులు సుమన్, రాజిరెడ్డి, సంతోష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## నావిలో జాబ్ సాధించిన అభినవ్‌కి సన్మానం

**సూర్య, వీణవంక**



చిన్నప్పటి నుండే చదువు పైన శ్రద్ధతో మంచి మార్కులు సాధించి, అమ్మానాన్నలకు అండగా నిలుస్తూ నావిలో జాబ్ సంపాదించిన అభినవ్... తన సొంత ఊరు కొండపాకకు ఆదర్శంగా నిలిచాడు. వివరాల ప్రకారం.... వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన పానుగంటి పోశయ్య - శారద దంపతుల ప్రధమ పుత్రుడు పానుగంటి అభినవ్ 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లో విద్యా బోధనను పూర్తి చేసుకొని హైదరాబాద్ ఘట్కేసర్ లో శ్రీనిధి ఇన్స్టిట్యూట్ లో బిటెక్ పూర్తి చేసుకొని ఇండియన్ నావి లో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇండియన్ నావిదళంలో ఉద్యోగం సాధించి ఒడిస్సా రాష్ట్రంలో నాలుగు నెలల కాలంపాటు శిక్షణను పూర్తి చేసుకొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ వార్డు మెంబర్, బిజెపి నాయకులు ఈదునూరి కుమార్ మాట్లాడుతూ కొండపాక యూత్ వారు చెడు మార్గంలో నడవకుండా, మద్యం, డ్రగ్స్ కు బానిసలు కావద్దని సూచించారు. మీ అమ్మానాన్న కన్న కలలు నెరవేర్చాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోడిపెల్లి సతీష్, పూరెల్ల కుమార్, అంబాటి చందు, మిడిదొడ్డి మధు, కత్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు

**సూర్య రుద్రంగి**

గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు వినాయక మండపాల వద్ద బొజ్జగణపయ్యకు సోమవారం నిర్వహకులు ప్రత్యేక పూజలు చేశారు. సాయి నగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీజే యూత్, మహాలక్ష్మి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి నిర్వహకులు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొజ్జగణపయ్య ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఈ సంవత్సరం సంమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా గణపయ్యను కోరుకున్నారన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పట్ల హర్షం

**సూర్య, వీణవంక**



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం పట్ల జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, రిజర్వేషన్లు కల్పించే విధంగా తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తదితర మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పంచాయతీరాజ్ చట్టం 2018, పురపాలక చట్టం 2019లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ సవరణ బిల్లు ప్రవేశపెట్టారని అన్నారు. వాటిని అసెంబ్లీ ఆమోదించడం, ప్రతిపక్షాలు దీనికి మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామానికి చెందిన ఓర్సు లింగయ్య మృతి చెందగా మృతుని కుటుంబానికి గాదె ప్రభాకర్ పటేల్ 25 కిలోల బియ్యం, రూ. 2500 అందజేసి చేయూత అందించారు. సేవే లక్ష్యంగా ఉన్న ఊరునే కన్న తల్లిలా భావించి ప్రజాసేవ చేసుకుంటూ ప్రతి పేద కుటుంబాలకు అండగా గంద్రపల్లె సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్ నిలుస్తున్నారు. జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ తన స్వగ్రామంలో ఓర్సు లింగయ్య అకాల మరణం చెందాడని తెలవగానే హుటాహుటిన గ్రామానికి చేరుకొని తన వంతుగా కుటుంబానికి 25 కిలోల బియ్యం, పుల్లయ్య గారి అచ్యుత్ రావు నగదు రూ. 2000 రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు భార్య లక్ష్మి కొడుకు రాజ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ ని అభినందిస్తూ ఆ దేవుడు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని దీవించారు. ఊర్లో ఉన్న మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. కోడె రమేష్ మాట్లాడుతూ, భారీ వర్షాలకు ఎగువ మానేరు ప్రాంతంలో చిక్కుకున్న రైతులను కాపాడేందుకు, బండి సంజయ్ కుమార్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ లతో మాట్లాడి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 4 హెలికాప్టర్లను ఏర్పాటుచేసి వరదలో చిక్కుకున్న రైతులను కాపాడారని, వరదలో గల్లంతైన పంపు కాడి నాగయ్య కుటుంబానికి రూ 1 లక్ష ఆర్థిక సాయం చేయడమే కాకుండా వరద ప్రవాహానికి పంట పొలాలు నష్టపోయిన రైతులకు సహాయంగా సిరిసిల్ల జిల్లాకు రూ. 10 లక్షలు మంజూరు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రధాన కార్యదర్శిలు మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, నాయకులు గంట అశోక్ పాల్గొన్నారు.

## అవసరమైన మేరకు రైతులకు యూరియా అందజేత

**- ఏ వో ఉమాపతి**

**సూర్య ఎలిగేడు**



గ్రామాల్లోని రైతులందరికీ అవసరాన్ని బట్టి యూరియాను అందజేయబడుతుందని ఏవో ఉమాపతి, సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఎలిగేడు సింగిల్ విండో కార్యాలయంలో 385 మంది రైతులకు 900 బస్తాల యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందరికీ యూరియా అందించాలని రైతులు పట్టుబట్టడంతో ఎలిగేడు ఎస్సై సత్యనారాయణ అక్కడికి చేరుకొని ఎలాంటి ఆందోళన జరగకుండా మిగిలిన రైతులందరికీ టోకెన్లను ఇప్పించారు.

## మహిళ రెస్క్యూ బృందంను అభినందించిన సిఅండ్ఎండి, డిజిఎంఎస్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి మహిళ రెస్క్యూ బృందంను సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్, డిజిఎంఎస్ ఉజ్వల్ థాలు అభినందించారు. ఆదివారం రాత్రి మంచిర్యాలలో ప్రారంభమైన 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రదానోత్సవ వేడుకలలో సింగరేణి మొదటి మహిళా రెస్క్యూ బృందం సభ్యులతో వీరిద్దరు ముచ్చటించారు. రెస్క్యూ లో మహిళల పోరాట పటిమను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మోకాళ్ల తిరుమలరావు (ఈఅండ్ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), గౌతం పొట్రూ(పా), బి.వెంకన్న జాదవ్, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్, రెస్క్యూ సూపరిండెంట్ గంట రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## గణేష్ మంటపాల్లో అన్న దానం

**సూర్య ఎలిగేడు**



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం మడేల్ రాజు యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మంటపాల్లో నిర్వాహకులు అన్న దానం చేశారు. ఈ సందర్భంగా వినాయకునికి 21 రకాల పిండి వంట కాలతో తయారుచేసిన పలు రకాల నైవేద్యాలు సమర్పించారు. మహిళా భక్తులు మంగళ హారతులతో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మహిళలు దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు ముంజంపల్లి అనిల్, రాజేశం, రమేష్, సతీష్, ఓదెలు, వంశీ కృష్ణ, మహేష్,సతీష్, శ్రీను,సంపత్, అర్జున్, సాయి, అర్షవర్ధన్, అభిలాష్, అరవింద్, రాజెందర్, శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మండల స్థాయి ఎస్ జి ఎఫ్

**- క్రీడా పోటీలు ప్రారంభం....**

**సూర్య ఎలిగేడు**

సుల్తాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సుల్తాన్ పూర్ లోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఆవరణలో 69వ క్రీడా పోటీలను ఎంఈఓ నరేంద్ర చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన అతిథులు మాట్లాడుతూ, క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమై ఉల్లాసంగా ఉండడమే గాక ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడలతోనే విద్యార్థిని విద్యార్థులకు ఉజ్జల భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేంద్ర చారి ఎలిగేడు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ప్రణయ్, పి ఈ టి లు, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**సూర్య బోయినపల్లి**

మండల ఎస్సైగా రమా కాంత్ నూతన బాధ్యత లు స్వీకరించిన సందర్భంగా సోమవారం విలాసాగర్ గ్రామానికి చెందిన నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్జీ-2 ఏరియాలో 111 శాతం బొగ్గు ఉత్పత్తి

**- జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా ఆగస్టు నెలకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆగస్టు మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 5,78,400 టన్నులకు గాను 6,44,655 టన్నులు ( 111 శాతం), ఓబీ వెలికితీతలో 39,00,000 క్యుబిక్ మీటర్లగాను 43,41,916 క్యూబిక్ మీటర్లతో (111 శాతం) ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 25,66,300 టన్నులకు గాను 33,02,189 టన్నులు (129 శాతం), ఓబీ వెలికితీతలో 2,36,50,000 క్యుబిక్ మీటర్లగాను 2,36,50, 000 క్యూబిక్ మీటర్లతో 97 శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తెలిపారు. ఉత్పత్తి తో పాటు కార్మికుల సంక్షేమం కొరకు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా కార్మికుల నివాసం కొరకు క్వార్టర్ కౌన్సిలింగ్ ను ఆగస్టు నెలలో రెండు సార్లు (ఆగస్టు 2వ తేదీ మరియు ఆగస్టు 26వ తేదీన) నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తితో పాటుగా సంక్షేమంలో భాగంగా



ఉద్యోగులకు ఆగస్టు మాసంలో రెండు సార్లు క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడమే కాకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకొని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు.

## గిరిజనులను అవమానిస్తే నాలుకలు కోస్తాం

**- గిరిజన నాయకుడు అజ్మీర భాస్కర్ నాయక్**

**సూర్య, గంభీరావుపేట**



గిరిజనులను అవమానిస్తే నాలుకలు కోస్తామని గిరిజన నాయకుడు అజ్మీర భాస్కర్ నాయక్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బిజెపి మాజీ ఎంపీ సోయం బాపూరావు వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. తెలంగాణలో ఎస్టీ జాబితా నుండి మూడు వర్గాలైన, లంబాడి బంజారా సుగాలి కులాలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ మాజీ ఎంపీ సోయం బాపూరావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లు ఆదివాసీలపై ఎస్టీ కులాల మీద కుట్రలను మానుకోవాలని మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం సిగ్గుచేటు అన్నారు. 1950 నుంచి ఆదివాసీలు ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని, 20 సంవత్సరాల తర్వాత ఎస్టీ జాబితాలో చేర్చబడ్డ లంబాడీల వల్ల వారి యొక్క హక్కులను కోల్పోయాం అనడం ఆస్యాస్పదమన్నారు. గిరిజనులను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య విటల్ నాయక్, అజ్మీర బాల్య నాయక్, మూడ్ అంబర్ నాయక్, అజ్మీరా భీమ్లా నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం)గా మోకాళ్ల తిరుమలరావు బాధ్యతల స్వీకరణ

**- అభినందనలు తెలిపిన చైర్మన్ అండ్ ఎండీ నూనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం)గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సంస్థ సీఎండీ నూనావత్ బలరాం నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ నూనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో (ఈఅండ్ఎం) శాఖ ఎంతో కీలకమైన పాత్ర కలిగి ఉందని, ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతో పాటు ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందని, ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. తనపై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి మోకాళ్ల తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ శాఖ సమర్థంగా పని చేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా గిరిజనుల్లోని కోయ తెగకు చెందిన అధికారికి డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

## పర్యావరణహిత గని పురస్కారం అందుకున్న ఓసీపీ-1, సి.హెచ్.పి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 09-12-2024 నుండి 21-12-2024 వరకు నిర్వహించిన 55వ భద్రత వారోత్సవాల్లో రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-1 ఉపరితల గని సింగరేణి సంస్థలో ఉత్తమ పర్యావరణహిత (ఎకో ఫ్రెండ్లీ)గని, అలాగే సి.హెచ్.పి తృతీయ పురస్కారానికి ఎంపికైనవి. ఇట్టి పురస్కారాన్ని ఆదివారం శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన 55వ భద్రత వారోత్సవాల వేడుకలలో ఉన్నతాధికారుల చేతుల మీదుగా గని తరపున ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, పర్యావరణ అధికారి కె.కిషన్, సి.హెచ్.పి తరపున డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు అందుకున్నారు. దీనిని పురస్కరించుకొని సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇట్టి పురస్కారాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ఏరియా పర్యావరణ అధికారి కె.కిషన్, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఓసీపీ-1 ఉత్తమ పర్యావరణహిత (ఎకో ఫ్రెండ్లీ) గని పురస్కారం సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఈ పురస్కారం సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ రమేష్, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ భిక్ష కాదు... మా హక్కు...

**- పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలి**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



పెన్షన్ భిక్ష కాదు అది మా హక్కు అని సిపిఎస్ ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పెన్షన్ భిక్ష కాదు మా హక్కు అని తెలంగాణ రాష్ట్రంలోని సకల ఉపాధ్యాయ, ఉద్యోగులు సోమవారం వివిధ రకాల నిరసనలు తెలిపారు. సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ,తారుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నినాదాలు ఇస్తూ, సిపిఎస్ ఉపాధ్యాయులకు సంఘీభావం ప్రకటించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)రద్దు చేయాలని,పాత పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాల పైబడి ఉద్యోగం చేసిన వ్యక్తికి పెన్షన్ లేకుండా చేసిన ప్రజాప్రతినిధులు ఐదు,పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిస్తే జీవితాంతం రెండు పెన్షన్లు పొందుతున్నట్లుగా పేర్కొంటూ, వారి పెన్షన్లు కూడా 200% వరకు పెంచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.శ్యాంసుందర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఏ శ్రీనివాస్,ఎన్ రమాదేవి, ఎన్.ఆగయ్య,డి.ఎల్లయ్య,కే.సత్య ప్రకాష్ రావు, ఎస్.రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టీ యూ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాతూరి రాజిరెడ్డి, పరిశీలకులు రాజేశ్వరయ్య చారి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా చొల్లేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పూలిపాక కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. డిఎస్సీ 2003 ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని సమావేశంలో తీర్మానించారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు పలువులు సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జాడి మహేష్, నర్సింగరావు, గోపాల్, దేవేందర్, ప్రభాకర్, సంజీవ రెడ్డి, జయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవ యువ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య ఎలిగేడు**



మండలంలోని ధూళికట్ట గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో నెలకొల్పిన వినాయకుని మండపం వద్ద సోమవారం నవ యువ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ రాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీఓ కిరణ్ గ్రామపంచాయతీ కార్యదర్శి పున్నమయ్య మాజీ ఎంపీటీసీ గొల్లె భూమేష్ గుండ చంద్రయ్య నవ యువ యూత్ సభ్యులు భూసారపు శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, రంగు శ్యామ్, కోటగిరి పవన్, మెరుగు రాజు, వేదునూరి రమేష్, భూసారపు రమేష్, తొర్తి లింగయ్య, పూదరి రాజు, ప్రశాంత్ సన్నీ,బన్నీ, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఐపీపీబీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం పెద్దపల్లి ప్రధాన తపాలా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బానోతు నంద మాట్లాడుతూ తపాలా శాఖలో బ్యాంకింగ్ సేవలు ప్రారంభించిన స్వల్ప కాలంలోనే డివిజన్ పరిధిలో రెండు లక్షల 50 వేల ఖాతాలు తెరవడం జరిగిందని, డివిజన్ పరిధిలోని ప్రతి పోస్ట్ ఆఫీస్ లో డిజిటల్ చెల్లింపులు, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, బాలల ఆధార్, మొబైల్ నెంబర్ అప్డేట్‌తో పాటు ఇంటి వద్దకే బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ గీద కిరణ్ రెడ్డి, గౌరవ్ కుమార్, పోస్టల్ ఇన్స్పెక్టర్ అరికిల నరేశ్, పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తోర్తి రాజేశ్, హెడ్ పోస్ట్ మాస్టర్ బి.శ్రీనివాస్ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్రియాలకు థర్స్ట్ అవార్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**




అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టుకు థర్స్ట్ ఏరియాలో ఫస్ట్ ప్రైజ్ డైరెక్టర్ (పీ&పీ)కొప్పుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అవార్డును ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు అందుకున్నారు. గని లోపల వివిధ ప్రాంతాల్లో వివిధ పనులలో ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు చేసినందుకు ఈ అవార్డు లభించింది. ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడెం జనార్ధన్, ఏరియా ఇంజనీర్ యాదయ్య, మేనేజర్ పెంచలయ్య, వెంటిలేషన్ ఆఫీసర్‌లు కమలాకర్,లాంగ్ వాల్ ఇంచార్జ్ వేణు, గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం ఫిట్ సెక్రటరీలు గంగాధర్, శర్వాన్ పాల్గొన్నారు.

# ఏఐటీయుసి ని విమర్శిస్తే సమస్యలు పరిష్కారం కావు

**- విమర్శల వల్ల యాజమాన్యం, ప్రభుత్వం ముందు చులకన - ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం**

**- సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**సూర్య-గోదావరిఖని:**




సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘం హెూదాలో ఉన్న ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను విమర్శించడమే కొన్ని యూనియన్ లు పనిగా పెట్టుకున్నాయని, ఏఐటియుసి ని విమర్శించడం వల్ల ఎలాంటి ప్రయోజనం జరగదని, సింగరేణి లో విపరీతంగా పెరిగిపోయిన రాజకీయ జోక్యం పై పోరాటాలు చేయకుండా పైరవీలు చేసుకుంటూ కొంతమంది పబ్బం గడుపుకుంటున్నారని ఆ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం స్థానిక భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, గుర్తింపు సంఘం ఎన్నికలు పెట్టాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తే, ప్రతి పక్ష యూనియన్ లు యాజమాన్యం సంకలో సొచ్చి అడ్డుకున్న ఈ సంఘాలు కార్మికుల హక్కుల హక్కులు, సంస్థ పరిరక్షణ కోసం నిరంతరం పరితపించే ఏఐటియుసి ని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు. ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో యాజమాన్యం దృష్టికి తీసికెళ్ళి స్ట్రక్చర్డ్ సమావేశాల్లో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని అందులో కొన్నింటి పై సర్క్యులర్ లు జారీ చేశారని, కొన్ని కమీటీలు వేసి పరిష్కారం చేస్తామని చెప్పారని తెలిపారు. అదేవిధంగా కొన్ని ముఖ్యమైన సమస్యలు స్వంత ఇంటి పథకం, మారుపేర్లు, ఆదాయపు పన్ను, సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. లాభాల్లో వాటా 35 శాతం ఇవ్వాలని యాజమాన్యం కు లేఖ రాయడం జరిగిందని, దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని వివరించారు. గత పన్నెండు సంవత్సరాల పాటు టిబిజికేఎస్ గుర్తింపు సంఘం గా ఉంటే, కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం జరిపే స్ట్రక్చర్డ్ సమావేశాలు జరుపకుంటే ఏరోజు కూడా విమర్శలు చేయని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నాయని అన్నారు. తమ యూనియన్ పై విమర్శలు చేయడం ద్వారా యాజమాన్యం, ప్రభుత్వం ముందు కార్మికులను చులకన చేయడం అవుతుందని, ఇటువంటి ఆరోపణలను మానుకోవాలని వారు కోరారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పరితపించే ఏఐటియుసి పై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజు, నాయకులు సయ్యద్ సోహెల్, తాళ్లపల్లి మల్లయ్య, ప్రీతం, పర్లపెల్లి రామస్వామి, బుర్ర భాస్కర్, సిరిసిల్ల మల్లేష్, ఆర్.రాజేశ్వర రావు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం చెప్పులు లైన్‌లో పెట్టిన రైతులు.


**- చిగురుమామిడి సింగిల్ విండో కార్యాలయం ముందు రైతుల ధర్నా.**

**సూర్య చిగురు మామిడి.**

మండలంలోని రైతులకు యూరియా కష్టాలు తీర్ధం లేదు చిగురుమామిడి సింగిల్ విండో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మండలంలోని రేకొండ సుందరగిరి గ్రామాల్లోని యూరియా కేంద్రాల్లో తెల్లవారుజామున 3:30 నిమిషాల నుండి చెప్పులు లైన్లో పెట్టి యూరియా కోసం నిలుచున్నారు. మహిళలు ఒకవైపు పురుషులు మరోవైపు చెప్పులు బండరాళ్లు లైన్ లో పెట్టుకున్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో 500 యూరియా బస్తాలు రాగా సుమారు 800 మంది రైతులు లైన్లో ఉన్నారు. రేకొండ గ్రామంలో 350 బస్తాలు యూరియా రాగా సుమారు 550 మంది రైతులు లైన్లో ఉన్నారు. సుందరగిరి గ్రామంలో 170 యూరియా బస్తాలు రాగా సుమారు 300 మందికి పైగా రైతులు యూరియా కోసం బార్లు తీరారు. సోమవారము ఉదయం 10 గంటలకు యూరియా లారీ లోడు రాగానే వెంటనే నిర్వాహకులు పంపిణీ చేశారు క్యూలో ఉన్న రైతులకు యూరియా బస్తాలు అందకపోవడంతో చిగురుమామిడి మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. సుమారు గంటకు పైగా రైతులు ఆందోళనకు దిగడంతో కరీంనగర్ హుస్నాబాద్ వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో రైతుల ఆందోళన చేస్తున్న సమాచారం తెలుసుకున్న తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, చిగురు మామిడి ఎస్ఐ సాయి కృష్ణ ధర్నా చేస్తున్న రైతుల వద్దకు చేరుకొని రైతులకు నచ్చజెప్పి విరమింప చేయాలని కోరారు. యూరియా బస్తాలు ఇచ్చేంతవరకు ధర్నా నిర్వహింప చేయమని రైతులు రోడ్డుపై అడ్డంగా పడుకున్నారు. తిమ్మాపూర్ సిఐ అధికారులతో మాట్లాడి రైతులను క్యూలో నిల్చబెట్టి యూరియా కూపన్లు ఇప్పించారు. మిగితా రైతులకు మూడవ తేదీన కోపంలో ఉన్న రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. రాస్తారోకో క్రమంలో సీఎం డాం డాం అని అంటూ నినాదాలు ఇచ్చారు. ప్రభుత్వం తీరును రైతులు నిరసిస్తూ సుందరగిరి రేకొండ గ్రామాలలో రైతులు ప్రభుత్వం తీరును అసహనం వ్యక్తం చేశారు.

## కనగర్తిలో కోతుల దాడితో పత్తి పంట నష్టం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తి లో కోతులు పత్తి పంటను ధ్వంసం చేశాయి. గ్రామానికి చెందిన రైతు దొడ్డ చంద్రయ్య పండించిన పత్తి పంటపై కోతులు దాడి చేయడంతో నష్టం జరిగింది. రైతు రెండు ఎకరాలలో సాగుచేసిన పత్తి పొలంలోకి పెద్ద సంఖ్యలో కోతులు చేరి విధ్వంసం సృష్టించాయి. ఈ దాడిలో సుమారు 20 గుంటల పత్తి పంట పూర్తిగా నాశనం అయింది.బాధిత రైతు చంద్రయ్య మాట్లాడుతూ %-% ఇప్పటికే ఎరువులు, మందులు, నీటి ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పుడు కోతుల దాడితో పంట నష్టపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా కోతుల బారిన పంటలు తరచుగా నష్టపోతున్నాయని, రైతులు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని, కోతుల ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## పదవి విరమణ పొందిన ఎడిఈ కి కొమిరెడ్డి సన్మానం.

**సూర్య మెట్‌పల్లి:-**

టీఎస్ ఎన్పీడీసీఎల్ (ట్రాన్స్కో) మెట్‌పల్లి సబ్ డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ విధులు నిర్వర్తించిన దురిశెట్టి మనోహర్ పదవి విరమణ పొందగా సోమవారం ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి లింగారెడ్డి ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. విధులు నిర్వర్తిస్తున్న సమయంలో సబ్ డివిజనల్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారంలో ముందున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నేతలు ఖమ్మం నాగరాజు, చింతల పేట యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ముక్కెర మల్లేష్ యాదవ్, వి డి సి చైర్మన్ ఏషాల శేఖర్, లింగారెడ్డి, ముగ్గు గణేష్, యువ నాయకుడు మ్యాడవేణి వెంకీ, మునిటి రాజు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా పాలన గురించి అవగాహన కల్పించిన కళాకారుల బృందం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గురించి కళాకారుల బృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు . కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పాటల రూపంలో ప్రజలకు తెలియచేస్తున్నారు. తడి చెత్త పొడి చెత్త ప్రభుత్వం సంక్షేమ పథకాలు డ్రగ్స్ గంజాయిని నిర్వహణ పరిసర ప్రాంతాల శుభ్రత సీజనల్ వ్యాధులు 13 మంది సభ్యులచే పై అవగాహన వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆటపాటల రూపంలో ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల పొత్తూరి రాజు, వంతడుపుల గణేష్,శ్రీరాముల రామచంద్రం, ఆకునూరి దేవయ్య,ఎడమల శ్రీధర్ రెడ్డి, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పరిషరాములు,పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత,అనుముల శిరీష,బృందం తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో హనుమాన్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.




## యూరియా లోడును అడ్డుకున్న రైతన్నలు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో రైతులకు యూరియా అందడం లేదని యూరియా లోడ్ తో వచ్చిన లారీని సగం ఇక్కడే దించి ఇతర గ్రామానికి పంపించేందుకు వెళుతున్న లారీని అడ్డుకున్న రైతులు మొత్తం ఇదే గ్రామంలో లోడ్ కాళీ చేసి రైతులకు అందేలా చూడాలని అన్నారు. అనంతరం లోడు గర్జనపల్లి గ్రామంలో ఖాళీ చేసి రైతు వేదిక దగ్గర బార్లు తీరిన రైతన్నలు కనీసం ఒక్క రైతుకు ఒకే సంచి వచ్చిందని రైతులు అంటున్నారు.

## బొజ్జగణపయ్యకు 108 రకాల ప్రసాదాలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన మట్టి గణనాథుడికి ఉపాధ్యాయినిలు సోమవారం 108 రకాల ప్రసాదాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా పర్యావరణంపై పిల్లలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మట్టి గణనాథున్ని నెలకొల్పి పూజలు చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు తెలిపారు. బొజ్జగణపయ్య ఆశీస్సులతో విద్యార్థులకు మంచి విద్యాబుద్దులు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 2 సెప్టెంబర్ 2025

# రైతుల పేరిట బీఆర్ఎస్ రాజకీయ పబ్బం

## - బీజేపీ వల్లే యూరియా కొరత - కాంగ్రెస్ నేతలు సంగ స్వామి, కనికరపు రాకేష్

**సూర్య, వేములవాడ**



కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతిగా ఉంటుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులపై బీఆర్ఎస్ నాయకుల కపట ప్రేమ చూస్తోందని, బీజేపీపై మాట్లాడే దమ్ము లేని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చెప్పిన మాట కేంద్ర%శీ% లో నరేంద్ర మోడీ ప్రభుత్వం తప్పిదం వల్లే యూరియా కొరత ఏర్పడిందని చెప్తుంటే, బారాస నాయకులకు కళ్ళు కనిపించ డం లేదా అని ప్రశ్నించారు. గతంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మీ పార్టీ పక్షాన గెలిచిన శాసనసభ్యుడు రమేష్ బాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేసి విదేశాలలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ ఈ ప్రాంత వెనుకబాటుకు కారణమైన సంగతి మర్చిపోయారా అని గుర్తుచేశారు. మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ ది కాదా నిలదీశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి 18 మాసాలలో ఈ ప్రాంత అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంటే మింగుడు పడని మీరు యూరియాను అడ్డంపె ట్టుకొని రైతులపెరిట రాజకీయ పబ్బం గడపడం మానుకోండి మండిపడ్డారు. మీ ప్రభుత్వ హయాంలో రైతుల చేతులకు సంకెళ్లు వేసిన సంగతి,ఆరోజు లైన్లో నిలబడి రైతులు గుండెపోటుతో చనిపోయిన రైతులను పట్టించుకొని మీరా రైతుల గురించి మాట్లాడేదని అన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ అభివృద్ధి చేస్తూ మల్రిపల్లి,కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చంపేట చెరువు వంటి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తుంటే ఓర్వలేకనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బర్రెల,గొర్రెల,కాళేశ్వరం లో,లిక్కర్ పైన, ఈ కార్ రేస్ వంటి స్కాం లతో మొత్తం రాష్ట్రాన్ని దోచుకొని,రాష్ట్ర ఖజానా మొత్తం ఇతర రాష్ట్రాల్లో చెక్కుల రూపంలో పంచిన ఘనుడు మీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాదా అని ప్రశ్నించారు.మీరు ఎన్ని రకాల రైతులను రెచ్చగొట్టిన మీ మాటలను నమ్మే రోజులు పోయాయని అన్నారు.రానున్న ఎన్నికల్లో మీ పార్టీ పూర్తిగా కనుమరుగు కావడం ఖాయమన్నారు. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పుకొచ్చారు .ఇప్పటికైనా రైతులను రెచ్చగొట్టడ%శీ% మానుకోవాలని కోరారు.వారి వెంట రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ మానుపాటి పర్షరాములు,మాజీ ఉప సర్పంచ్ అక్కేన పెల్లి నరేశ్ తదితరులు ఉన్నారు.

# రైతులకు తప్పని యూరియా తిప్పలు

## - ఎరువుల దుకాణం ఎదుట భారీ క్యూలైన్ - యూరియా కొరతపై బిఆర్ఎస్ నేతల నిరసన

**సూర్య, వేములవాడ:**



వేములవాడ పట్టణంలో యూరియా కోసం రైతన్నలు సోమవారం ఉదయం భారీగా క్యూ కట్టారు. గత కొన్ని రోజులుగా యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నామని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు వేడుకుంటున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో పలు ఫర్టిలైజర్ షాప్ ల వద్ద రైతన్నలు గుమ్మిగుడి దర్శనమిచ్చారు పట్టణ,రూరల్ రైతులు లైన్ లో ఉండి నిరసపడిన మహిళ రైతులకు వాటర్ బాటిల్స్ అందించి సంఘీభావం గా రైతుల పక్షానా బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిరసన చేశారు .ఈ సందర్భంగా సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్,సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజులు మాట్లడుతూ రైతులకు ఇందిరమ్మ రాజ్యం తెస్తానని ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఏ గోస పడ్డారో ఆవిధంగానే నీళ్లకోసం,కరెంట్ కోసం ఇప్పటి యూరియా కోసం ఆనాటి రోజులు తెచ్చాడని ఏద్దేవా చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం ఏద్దు ఏడ్చిన ఏవుసం ఎక్కువ కాలం నిలబడదని విమర్శించారు. వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు లైన్ లో నిల్చున్న వ్యక్తులు రైతులు కారని, కావాలని చేస్తున్నారని మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. కండ్లు ఉండి చూడలేని స్థితిలో కాంగ్రెస్ పార్టి ఉందనీ ఆన్నారు. రాజన్న సిరిసిల్లలో యూరియా కొరత లేదనీ అంటున్నారని, మొన్న ఎమ్మెల్యే స్వంత గ్రామం రుద్రంగిలో,చందుర్తిలో, ఎల్లారెడ్డిపేటలో వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో యూరియా కోసం బారులు కట్టారని, రైతులే 10 ఏళ్లలో ఎప్పుడు క్యూలో నిల్చోలేదనీ ఆంటున్నారనీ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ యూరియా కొరత సృష్టించి, రైతులను ఆరిగోసపెడు తున్నారనీ మండిపడ్డారు. ఇకనైనా సకాలంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని బిఆర్ఎస్ పార్టి తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు గోస్కుల రవి,సినియర్ నాయకులు ఈర్లపల్లి రాజు,మారం కుమార్,శ్రీకాంత్ గౌడ్,నిరటి మల్లేశం,ఆంజత్ పాష,మంతె సందీప్,ఆసద్,పోతు ఆనీల్, షాహిద్, కోమిరె వెంకటసాయి,ఉమర్,రాజు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తురకకాశ హక్కుల సాధన కోసం కృషి చేస్తా

## - జిల్లా అధ్యక్షుడుగా షేక్ కాసిం ఎన్నిక. - తురకకాశల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండలంలో సోమవారం జరిగిన సమావేశంలో కరీంనగర్ జిల్లా తుర్కకాశ సంఘం అధ్యక్షుడిగా మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన షేక్ ఖాసీంను ఎన్నుకున్నారు. తురక కాశ సంఘం హక్కుల సాధన కోసం కృషి చేస్తానని సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ ఖాసిం తెలిపారు. తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ ఆదేశాల మేరకు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ తురక కాశ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా అధ్యక్షుడుగా షేక్ ఖాసీం,ఉపాధ్యక్షుడిగా షేక్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి గా సయ్యద్ ఆలీఫ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే ప్రచార కార్యదర్శి గా చాంద్ పాషా,గౌరవ సలహాదారుగా సయ్యద్ అబ్దుల్, కార్యవర్గ సభ్యులుగా షేక్ సర్దార్, సయ్యద్ హైదర్, షేక్ కరీం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా తురక కాశల బ్రతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆరోపించారు.తురక కాశల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అలాగే రాజకీయ సామాజిక రంగంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తురక కాశల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ వలీ, షేక్ షాదుల్లా, కరీంనగర్ ఇంచార్జి కరీం, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అజీజ్, కరీంనగర్ జిల్లా లోని గ్రామాల తురక కాశ ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సు

**సూర్య బోయినపల్లి**



మండలం వెంకటరావుపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సును నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ సాగు చేయాల నుకున్న రైతులకు అవగాహన కల్పిస్తూ పంటను వేయడం వల్ల అధిక లాభాలు సాధించవచ్చు అని మండల ఉద్యాన శాఖ అధికారి లోకేష్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమం లో హెచ్ఇఓ సతీష్ , రైతు సోదరులు, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో అన్నదానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వినాయక యూత్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పులిపాక గట్టయ్య, పులిపాక కొమురయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఇనుగాల రమేష్, సలిగంటి కొమురయ్య, మాచర్ల కళ్యాణ్, కోండ్ర సంపత్, ఇనుగాల దేవేందర్, కోండ్ర సతీష్, సందీప్, కొండయ్య, ఇనగాల మధునయ్య, యూత్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట సంయుక్తకు పీహెచ్డీ డాక్టరేట్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన మందాల సంయుక్త ఉస్మాని యా యూనివర్సిటీ 84వ కాన్వొకేషన్‌లో పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందారు. గవర్నర్ జిష్ణు దేవ్, ఇస్రో చైర్మన్ డా. వి. నారాయణ, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, ప్రొఫెసర్ అశోక్ చేతుల మీదుగా పట్టా అందుకున్నారు. సంయుక్త సాధన గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచింది.

# ముద్దసాని రమేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ జేఏసీ నాయకులు

**సూర్య కరీంనగర్**



శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది విద్యాసం స్థలు స్థాపించి పేద మధ్యతరగతి విద్యార్థులకు వేలాది మందికివిద్యను అందించిన విద్యా ప్రదాత రమేష్ రెడ్డి ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది భవిష్యత్తుకు బాటలు వేసిన విద్యా ప్రదాత రమేష్ రెడ్డి అని అనంతరం వారికి శాలువా కప్పి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు కే శి పెద్ది శ్రీధర్ రాజు దొగ్గలి శ్రీధర్ మియాపూర్ రవీంద్ర చారి బత్తుల మహేందర్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# 132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో 132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి 47కోట్ల 25 లక్షల రూపాయల నిధులు మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగా నర్సయ్య, గండి నారాయణ నాయకులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో 22కోట్ల 47 లక్షల రూపాయలతో సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. కథలపూర్ నుండి రుద్రంగికి విద్యుత్ సరఫరా కోసం 17 కోట్ల 76 లక్షల రూపాయలతో విద్యుత్ లైన్లు, ఫైబర్ కేబుల్ వ్యవస్థ కోసం 1కోటి 20 లక్షలు, ఇతర అవసరమైన పరికరాల కోసం 1కోటి 92 లక్షలు కేటాయిస్తూ సీఎండి కృష్ణా భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులకు, విద్యుత్ వినియోగదారులకు లో వోల్టేజ్ విద్యుత్ సమస్యలు తీరనున్నాయన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు పై రైతులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# రాజ్యాధికార వాటా బీసీలకు దక్కాల్సిందే

## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

**సూర్య సిరిసిల్ల టౌన్**

జనాభా దామాషా ప్రకారం ఎస్సీ,ఎస్టీ అగ్రవర్ణాలకు రాజ్యాధికారము దక్కిందని ప్రస్తుతం రాజ్యాధికారం వాటా దక్కాల్సింది బీసీలకేనని, బీసీల జనాభా 56% ఉన్నదని ఆ జనాభా ప్రకారము బీసీల వాట బీసీలకే దక్కాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం తడక కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం పట్ల ఆ ప్రభుత్వానికి ఆ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.బీసీ రిజర్వేషన్ల విషయమై కొన్ని పార్టీలు గోడమీద పిల్లిలా వ్యవహరిస్తున్నాయని బీసీ సమాజం గమనిస్తుందని పర్శ హన్మాండ్లు అన్నారు.నిన్న అసెంబ్లీలో 2018 పంచాయతీరాజ్ చట్టానికి



సవరణ చేస్తూ 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించడం పట్ల ఈ ప్రభుత్వానికి అదేవిధంగా అన్ని పార్టీలకు బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు.42 శాతం రిజర్వేషన్లు అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సీతక్క,కొండా సురేఖ లకు మా సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పర్శ హన్మాండ్లు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ,ఎస్టీ అగ్రవర్ణాలకు రాజ్యాధికారము దక్కిందని ప్రస్తుతం రాజ్యాధికారం వాటా దక్కాల్సింది బీసీలకేనని బీసీల జనాభా 56% ఉన్నదని ఆ జనాభా ప్రకారము బీసీల వాట బీసీలకే దక్కాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు,42 శాతం రిజర్వేషన్లు అంశాన్ని మేము రాజకీయం చేయదలచుకోలేదని వేచి చూసే ధోరణిలో ఉన్నామని,రాజకీయ పార్టీలు అడ్డగిస్తే తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని బీసీ కుల సంఘాలు,బీసీ సంఘాలు,విద్యార్థులు,బీసీ ఉద్యోగులు,బీసీ రాజకీయ నాయకులు,బీసీ మేధావులందరితో జేఏసీ గా ఏర్పడి రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా బీసీ ఉద్యమంగా మార్చుతామని పర్శ హన్మాండ్లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు కంచర్ల రాజు, సీనియర్ నాయకులు చొక్కి కైలాసం,కొడం రవీందర్,సామల తిరుపతి,దండు శ్రీనివాస్, ఇల్లంతకుంట తిరుపతి,బూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల అక్రమార్కులపై చర్యలు చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలో రోడ్డు ఆక్రమణ,కొత్తచెరువు నాలాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఏఐఎఫ్టియు న్యూ కామ్రేడ్ సోమిశెట్టి దశరథం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్లలో బడా రాజకీయ నాయకుల కనుసన్నల్లో అనేక ప్రభుత్వ భూములు,రోడ్లు,చెరువు నాళాలు ఆక్రమణకు గురవుతున్న నిమ్మకు నీరేత్తినట్టు సిరిసిల్ల మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నరని, తాత్కాలిక లంచాలకు అలవాటు పడి అధికారులు పట్టణ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు.సిరిసిల్ల కొత్తచెరువు నాలాల ఆక్రమణపై గత పది సంవత్సరాల నుండి అనేకమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వలన కొత్తచెరువు నానుకొని అనేక అక్రమ కట్టడాలు వేలుస్తున్నాయని,కొత్తచెరువు కింద లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన కల్వర్టుల పక్కనే నిర్మాణాలు జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు ఆక్రమణలు,శాంతినగర్ చెరువు నాళాల కింద నిర్మాణాలైనా ఆక్రమణదారు లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుజ్జే దేవదాస్,తడక రాములు,ఆకేనా సత్తయ్యులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం కు తెలంగాణ తల్లి విగ్రహం కు జలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అదే అబద్ధాలతో కాలం వెళ్లదీస్తూ టిఆర్ఎస్ పై బురద జల్లే ప్రయత్నం ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, అన్నారు. సోమవారం మిడ్ మానేరు వద్ద తెలంగాణ అమరవీరుల స్తూపం కు మానేరు కు ర్యాలీగా వెళ్లి మొదట మధ్య మానేరు జలాశయానికి పసుపు కుంకుమ పూలు చల్లి పూజలు చేసి అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి అమరుల స్థూపానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెలదీస్తుందన్నారు కాళేశ్వరం తోనే మధ్యం మానేరు జలషానికి నీళ్లు చేరుకొని ఇక్కడి నుండి అన్నపూర్ణ ప్రాజెక్టుకు పక్కనుండి కొండపోచమ్మ ప్రాజెక్టు వరకు నీళ్ళు తరలిపోతున్నాయని ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా అన్నారు. అసెంబ్లీలో హరీష్ రావు కేటీఆర్ కాళేశ్వరంపై మాట్లాడడంతో మంత్రులు నోరు మెదపలేకపోయారని అన్నారు .ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని అర్థం చేసుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని. టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సైనికుడుల పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మోసపూరిత వాగ్దానాలపై ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా కార్తికతలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం ,మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి ,భాస్కర్, రాజు, యూత్ అధ్యక్షుడు దేవరాజు, రామస్వామి, ఉస్మాన్ ,తిరుపతి,పరిషరాములు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత పంటలపై రైతులకు సూచనలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇటీవల కొండాపూర్, ఎర్దండి గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి పంట నష్టం అంచనా వేసిన మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, రైతులకు పలు సూచనలు చేశారు.మొక్కజొన్న, పసుపు పంటల్లో నీరు నిల్వ లేకుండా కాలువలు ఏర్పాటు చేయాలని, పోషకాలు అందించేందుకు %చీూఖ% 19:19:19తో పాటు ఫార్ములా%-%4 పిచికారీ చేయాలని సూచించారు. పసుపు కొమ్ము కుళ్ళిపోకుండా ట్రైకొడర్మా లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ వాడాలని, వరి పొలాల్లో ముంపు తగ్గిన తరువాత యూరియా, పొటాష్ అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, %ూజుూ%లు రవళిక, సాయికృప పాల్గొన్నారు.



## కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం

**- కాళేశ్వరం రైతాంగానికి వరప్రసాదం- కేసీఆర్ కృషి మరువలేనిది**

**- కోనరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి కి జలాభిషేకం**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య**

**సూర్య కోనరావుపేట**

మాజీ సీఎం కేసీఆర్ తెలం గాణ రైతాంగానికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరం దించారని ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య స్పష్టం చేశారు.సోమవారం మండల కేంద్రంలో కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% “కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో సాగునీటి కొరతతో రైతులు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి దశ నుంచి విముక్తి కల్పించడంలో కెసిఆర్ కృషి అపారమైంది. కాళేశ్వరం వల్ల లక్షల ఎకరాలకు సాగునీరు చేరి రైతన్నల ముఖంలో ఆనందం వెల్లివిరిసిందని పేర్కొన్నారు.అలాంటి ప్రజాభిమానాన్ని భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఘోష్ కమిషన్ రిపోర్ట్ ను తయారు చేసి కక్షసాధింపు ఆరోపణలు చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, బిఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, కేంద గంగాధర్, ప్రతాపరెడ్డి, బోజ్జ మల్లేశం, అరె మహేందర్, మాందాల శ్రీనివాస్, జీవన్ గౌడ్, కదిరె శ్రీనివాస్, వంగపల్లి శ్రీనివాస్,శివతేజ రావు, ప్రవీణ్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటికొండాపూర్- ఇబ్రహీంపట్నం కొత్త బస్సు ప్రారంభం

**సూర్య ఇబ్రహీంపట్నం**



కోమటికొండాపూర్ ప్రజల కోరిక మేరకు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింహారావు, రాష్ట్ర పీసీసీ నాయకుడు కృష్ణారావు చొరవతో కోమటికొండాపూర్ నుండి ఇబ్రహీంపట్నం వరకు బస్సు సర్వీసు ప్రారంభమైంది. ఇబ్రహీంపట్నం మండల సేవా కేంద్రానికి వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల తరఫున మహిళా సంఘాల విజ్ఞప్తికి వెంటనే స్పందించి ఈ బస్సు ఏర్పాటుకు కృషి చేశారు.బస్సును మహిళా సంఘాల అధ్యక్షురాలు భక్కురి రాధిక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూదిగాం గంగాధర్, ఇట్టేటి శ్రీనివాస్ రెడ్డి, మేడికొండ రమేష్ రెడ్డి, వేణు రాజు తదితరులు పాల్గొన్నారు.



## టెక్స్టైల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టరేట్ వద్ద ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**

టెక్స్టైల్ పార్కులో పనిచేస్తున్న కార్మికులకు కూలి పెంచే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు.యజమాలతో చర్చలు జరిపించి కూలి పెంచే విధంగా చర్యల తీసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడిని కలెక్టర్ ఆదేశించారు.టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ ప్రైవేటు వస్త్రలకు సంబంధించిన కూలి పెంచాలని కార్మికులు చేస్తున్న సమ్మె ఈరోజుకు 14వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కార్మికులందరూ పెద్ద ఎత్తున కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఇట్టి ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ ,జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల రమేష్ చంద్ర ,గురజాల శ్రీధర్ లు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొని వెంటనే కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ కార్మికుల కూలీ పెంచే విధంగా చర్యలు తీసుకొని సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇట్టి ధర్నా కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, కార్యదర్శి కోడం రమణ,జెల్ల సదానందం,దూడం సంపత్,ఆకుబత్తిని శ్రీకాంత్,ఆడెపు రవి,సంపత్, శ్రీనివాస్,వెంకటేష్,కార్మికులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత వాక్యాలు చేసిన వ్యక్తి పై కేసు నమోదు.

**సూర్య బోయినపల్లి..**

మండలంలోని కొదురుపాక గ్రామంలో సోమవారం గంభీరావుపేట మండలానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి , తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసి , దుర్భాషలాడీ, ఇరు వర్గ మధ్య రేచగోటే వాక్యాలు మాట్లాడి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి పై , కాంగ్రెస్ నాయకుడు కుస రవీందర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేసీ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల

**- సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికే తీరనిలోటు -చిగురుమామిడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ చిగురు మామిడి మండల శాఖ కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం శ్రమించిన సుధాకర్ రెడ్డి మృతి దేశానికేతీరని



లోటు అని చెప్పారు.విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని కమ్యూనిస్టు పార్టీలో వివిధ హోదాల్లో తన సేవలు అందించారని చెప్పారు.నల్గొండ నుండి రెండుసార్లు ఎంపీగా గెలిచి రాష్ట్ర సమస్యలను పార్లమెంటులో వినిపించారని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల ఆందోళనలో సురవరం సుధాకర్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉండి పోరాడిన మహోన్నత వ్యక్తి సుధాకర్ రెడ్డి అని,వారి సేవలు మర్చిపోలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,గూడెం లక్ష్మి,సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు తెరాల సత్యనారాయణ, నాయకులు బూడిద సదాశివ,అందె చిన్నస్వామి, పైడిపల్లి వెంకటేష్ గౌడ్,మాజీసర్పంచ్ గోలి బాపు రెడ్డి,పైడిపెల్లి శశి,తాళ్లపల్లి చిన్నచంద్రయ్య, ఎనగందుల రాజు,ఉస్మాన్ పాషా,మావురాపు రాజు,గందె కొమురయ్య,శ్రీమూర్తి సాయిరెడ్డి,బొట్ల పోచయ్య,అందె వెంకటి,చెప్యాల శ్రీనివాస్,గూళ్ల రాజు,విలాసాగరం అంజయ్య,బందెల శ్రీనివాస్, మంద ఎల్లయ్య,కయ్యం తిరుపతి,అందె తిరుపతి, అందె సంపత్, ఉత్తమ చారి,బింగి స్వామి పటేల్, రాకం అంజవ్వ,కంది వెంకన్న,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద పోలీస్ ల తనిఖీలు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలోని గణేష్ మండపాల వద్ద జిల్లా ప్రత్యేక పోలీ స్ బృందం సోమవారం ముందస్తు తనిఖీ లు చేపట్టింది.గణేష్ నవరాత్రోత్సవాలు సందర్బంగా మండ పాల వద్ద అసాం ఘిక శక్తులు ఎటువంటి విధ్వంసకర సంఘట నలకు పాల్పడకుండా ముందస్తు తనిఖీలు చేసినట్లు ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపారు.రాత్రి పూట గణేష్ మండ పాల వద్ద వాలంటీర్లు తప్పకుండ పాడుకోవాలని సూచించా రు.అలాగే రాబోయే నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు

**- టీజేఏసీ**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు నల్లబ్యాడ్జీలు, నల్లటి షర్టులు ధరిం చి పెన్షన్ విద్రోహ దినం సందర్భ ంగా తెలంగాణ ఎంప్లాయి స్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేప ట్టారు. సుమారు 200 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "పెన్షన్ భిక్ష కాదు, ఉద్యోగుల హక్కు. 30-35 ఏళ్లు సేవ చేసిన తర్వాత ఇచ్చే పెన్షన్ సామాజిక భద్రత" అని అన్నారు. ఉద్యోగుల హక్కులు పరిరక్షించాలని, బయోమెట్రిక్/ఫేస్ రికగ్ని షన్ సిస్టమ్‌లతో అవమానపరచరాదని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్య క్రమ ంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధి కారుల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్, టిఎన్జీవోల జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, దాసరి లింగయ్య, టీచర్ల సంఘం నాయకులు రఘు, శంకర్ రెడ్డి, రవీంద్ర చారి, కరుణాకర్ రెడ్డి, టిఎన్జీవోల నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, ఇరుమల్ల శారద, సబితా, రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్ భరద్వాజ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గోవిందపటి శ్రీనివాస్, అజ్గరుద్దీన్, రమేష్ గౌడ్, వెలిచాల సుమంత్ రావు, కరుణాకర్, లవ్‌కుమార్, బైరి శ్రీనివాస్, రాజేశ్వరరావు, కమలాకర్, రాజేందర్ రాజు, కోట రామస్వామి, శంకర్, శ్రీనివాస్, హరిప్రియ, శైలజ, శారద, టిటియు నాయకులు ఆదర్శం రెడ్డి, గంప చంద్రశేఖర్, ఈశ్వరయ్య, రామ్మోహన్, రోహిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల ఆమోదంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదించడానికి హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిం చారు. ఎన్నో ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న 42 శాతం బీసీ రిజ ర్వేషన్ బిల్లు అసెంబ్లీలో చర్చించి ఆమోదించడాన్నీ హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంమని ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలపడం అర్షనీయమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజ ర్వేషన్ అమలు చేయడం హర్షణీయమన్నారు.

## బీసీ రిజర్వేషన్ల ఆమోదంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదించడానికి హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిం చారు. ఎన్నో ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న 42 శాతం బీసీ రిజ ర్వేషన్ బిల్లు అసెంబ్లీలో చర్చించి ఆమోదించడాన్నీ హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంమని ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలపడం అర్షనీయమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజ ర్వేషన్ అమలు చేయడం హర్షణీయమన్నారు. ఈ రిజర్వేషన్ వల్ల విద్యా ఉద్యోగ అవకాశాల్లో, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ లభిస్తుందని అన్నారు.బీసీ రిజర్వేషన్ కు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

### పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకొని సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణఉద్యోగ, ఉపాధ్యాయ,గెజిటెడ్,పెన్షనర్స్,కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు నల్ల చొక్కా, నల్ల బ్యాడ్జిలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తా మని మేనిఫెస్టోలో పొందుపరిచారని దాని ప్రకారం ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.కేంద్ర ప్రభు త్వం తీసుకువచ్చిన ఈ జీవో వల్ల ఉద్యోగులు నష్టపోతున్నారని అన్నారు. ఐదు సంవత్సరాలు పాలించే ఎమ్మెల్యే ఎంపీలకు పెన్షన్ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం 30 సంవత్సరాలు చిరు ఉద్యోగిగా పనిచేస్తున్న వారికి ఎందుకు పెన్షన్ ఇవ్వారని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాలు తిరిగి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.వన్ నేషన్ వన్ పెన్షన్ విధా నాన్ని అమలు చేయాలని వారు కోరారు.నిరసన కార్యక్రమం అనంతరం హైదరాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభకు ఉద్యోగులంతా తరలి వెళ్లారు.

## ఎన్నికల హామీని నెరవేర్చిన కాంగ్రెస్

**-మంగళపల్లిలో సీఎం, మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం**

**సూర్య కోనరావుపేట**

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎన్ని కల సమయంలో గ్రామానికి తారు రో డ్డు వేయిస్తానని ఇచ్చిన హామీని నెరవే ర్చడంతో గ్రామస్తు లు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల ఫోటోలకు పాలా భిషేకం చేశారు.

## శాంతించిన ఎగువ" మానీరు "

**- ఎగువ మానేరుకు తగ్గిన వరద ప్రవాహం**

**సూర్య గంభీరావుపేట**



నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో "మా నీరు "శాంతించింది. గత వారం రోజుల నుండి ఎగువన భారీ వర్షాలు కురవడంతో కామారెడ్డి జిల్లా పాల్వంచ వాగు ఉదృతంగా ప్రవహించి ప్రాజెక్టు జలాశయంలోకి భారీగా వరద పోటేత్తడంతో మానేరు ఉగ్రరూపం దాల్చి మత్తడి దుంకింది. 1 లక్ష క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో అవుట్ ఫ్లో గా ప్రవహించింది. సోమవారం నాటికి వరద ప్రవాహం తగ్గి గంగమ్మ శాంతించింది. ప్రస్తుతం 3వేల క్యూసెక్కుల నీరు మత్తడి మీద నుండి ప్రవహిస్తోంది. దీంతో మానేరు నది పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

## ఆర్జీ-3 డివిజన్ లో 88 శాతం బొగ్గు ఉత్పత్తి

**-జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆగస్టు నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.87 లక్షల టన్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 17.90 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 188 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.23 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఆగస్టు నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.66 లక్షల టన్నులు అనగా 69 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.21 లక్షల టన్నులు అనగా 111 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్ష కాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## సిపిఎస్ రద్దు కోసం తరలిన ఉపాధ్యాయులు

**సూర్య, హుజురాబాద్**

సిపిఎస్ రద్దు కోసం హైదరాబాద్ లో జరిగే మహా ధర్నాకు సోమవా రం హుజురాబాద్ నుండి భారీ సంఖ్యలో పిఆర్టియు(టీఎస్) ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులు హైదరాబా ద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భ ంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం. రాములు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుం దని, అందువల్లనే ప్రభుత్వం తీరును నిరసిస్తూ హైదరాబాద్ లో ధర్నా తలపెట్టినట్లు ఆయన తెలిపారు. హుజు రాబాద్ డివిజన్ నుండి భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు ధర్నా విజయవం తానికి తరలి వెళ్ళినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు నాయకులు భాగ్యరేఖ, సహదేవ్, సత్యం, బండ రాజిరెడ్డి, కొండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 10వ తేదీన ఇబ్రహీంపట్నం మండల పాఠశాలల క్రీడలు

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం ఎంఆర్సి భవనంలో ఎం ఈఓ బండారి మధు అధ్యక్షతన మండ ల వ్యాయామ ఉపాధ్యాయుల సమావే శం నిర్వహించారు ఈ సమావేశంలో మండల క్రీడల తేదీలను ఖరారు చేశారు. సెప్టెంబర్ 10వ తేదీన అండర్ 14 అండర్ 17 బాలురకు కబడ్డీ ,కోకో ,వాలీబాల్ పోటీలు 11వ తేదీన అండర్ 14 ,అండర్ 17 బాలికలకు కబడ్డీ ,కోకో ,వాలీబాల్ పోటీలు 12వ తేదీన అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు .ఈ క్రీడలు ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అండర్ 14 లో పాల్గొనే విద్యార్థులకు 01-01-2012 తర్వాత జన్మించిన వారు అండర్ 17 లో పాల్గొనే విద్యార్థులకు 01-01-2009 తర్వాత జన్మి ంచిన వారు జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు .మిగతా వివరాలకు రాజు పిడి 9441183035, రవి పిడి 9490683248 ను సంప్రదించాలని సూచించారు ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్ట ర్ ఎం రాజన్న మరియు వర్షకొండ పిడి పి అనిత, కేజీబీవీ పిఈటి సిహెచ్ సరిత, ఇతర పి ఈ టి,